Regd. No. HNL. 18 14 పేజీలు 75 పైసలు 10-9-1982 శుక్రవారం

జోడుగుర్రలు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 53 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 36

SUGUNA
వ్యవసాయమునకు
తోటలకు, ఇళ్ళ
స్థలమునకు
సు గు ణా
మోటార్లు, పంపుసెట్లు
ఉపయోగించండి
Phone: 5189 Res. 5152
M/s మూర్తి ఇంజినీరింగ్ కం.
మజేదారుపేట రోడ్డు-నెల్లూరు-1.

ఇంద్రధనస్సు రంగుల్లో
వన్నెచిన్నెం వస్త్రాలయిన్నాయి
ఒకసారి విచ్చేయండి
VIMAL
అభ్రాక్ష మిరుమిట్లు
విమల్ శిల్క్ హౌస్
కావలీ- నెల్లూరు-1

నెల్లూరుజిల్లా రాజకీయాల ప్రభావంతో...

స్పీకర్ ఎన్నిక తారుమారైంది!

అసెంబ్లీ స్పీకర్ ఎన్నికలో నెల్లూరు జిల్లారాజకీయాలే ప్రభావంగా పోటుచేసుకున్నాయంటే అతిశయోక్తికాదు. జిల్లా వ్యవహారాలలో రెవిన్యూమంత్రి జవార్దన రెడ్డి కత్తిక ఎదురులేకుండాపోయిందని, తమకు ఏదో ఒక అధికారపదవి అప్పగింపకపోతే అసెంబ్లీ ఎన్నికలలో అడ్డగారిపోతామని ప్రత్యర్థివర్గానికి చెందిన వల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి బాలాకాలంగా చెప్పుచ్చాడు.

భవనం వెంకట్రామ్ ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి అయినప్పుడు శ్రీనివాసులు రెడ్డి తమకు మంత్రిపదవి వస్తుందని ఆశించాడు. అప్పుడు ఆపదవి వస్తుందనుకున్నవారిలో జి. సుందరరామయ్యకూడా ఒకడు. అయితే వివరకు జవార్దనరెడ్డి ఒక్కడికే జిల్లానుంచి ప్రాతినిధ్యం లభించింది. జవార్దనరెడ్డి రాష్ట్రస్థాయి వాయకుడిగాందనే లెక్కఅయినప్పటికీ, జిల్లా రాజకీయాలు అయనకు ఎప్పటికప్పుడు తలనొప్పిగానే వుంటున్నాయి.

హైదరాబాదులేఖ

మంత్రివర్గ నిర్మాణ సమయంలో ముఖ్యమంత్రి వెంకట్రామ్ అసెంబ్లీ స్పీకరు



ఈశ్వరరెడ్డి

పదవి భాయంగా శ్రీనివాసులురెడ్డికే ఇస్తామని వాగ్దానం చేశాడట. అప్పుడు శ్రీనివాసులురెడ్డి కోర్కెమేరకు ముఖ్యమంత్రి జగన్నాథరావు తదితరులుకూడా అంగీకరించారు. కాలం గడుస్తూవస్తోంది అసెంబ్లీ స్పీకరు ఎన్నిక జరగలేదు; మంత్రివర్గ విస్తరణ చేయలేదు. ఎట్టకేలకు, ప్రతిపక్షాలు పట్టువిడవకుండా కావలపథలో ప్రశ్నలు వేయడంవల్లనో, మరేయితర కారణంవల్లనో, ఈనెల 7వ స్పీకరు ఎన్నిక జరపాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు.

మూడు రోజులముందే ఈ విషయం ప్రకటించారుకాని, నామినేషన్లు వేసేముందురోజు అర్ధరాత్రివరకు వెంకట్రామ్ స్పీకరు పదవికి అభ్యర్థి ఎవరో వెల్లడించలేదు ఈలోగా జవార్దనరెడ్డి ఢిల్లీవెళ్లాడు. హైదరాబాదులో జవార్దనరెడ్డి వ్యతిరేకవర్గం, లేదా శ్రీనివాసులురెడ్డి అనుకూలవర్గం- ఏదన్నా అనండి- పంతకాల పేకరణ ప్రారంభంచింది. శ్రీనివాసులురెడ్డికే స్పీకరు పదవి అప్పగించాలని వీరివాదం. దాదాపు 52 పంతకాల వరకు సేకరించినట్లుతెలిసింది. శ్రీనివాసులురెడ్డికి అనుకూలంగా పంతకాల సేకరణలో కావలవభ్యులు జి. సుందరరామయ్య, కె యానాదిరెడ్డి, జవార్దనరెడ్డి ఇద్దవ్యతిరేకి మాదాల జానకిరాం ప్రభృతులు ప్రధాన పాత్ర వహించారు.

శ్రీనివాసులురెడ్డివర్గం వ్యూహాలతో. స్పీకర్ పదవి అశ్రువ్వు ఈశ్వరరెడ్డి- పాపం- డీలాపడిపోయాడు. ముఖ్యమంత్రి ఎటూ శెప్పలేదు. ఏమిచేయాలో పాలుపోలేదు. ఒకదశలో ముఖ్యమంత్రి అయవపై కూడా కొందరివేత వంతకాలు వేయించి తనకు చెప్పించవలసిందని కోరికట్టుకూడా తెలిపించి. ఈశ్వరరెడ్డి తనకు స్పీకరుపదవి రాకూడదని కోరడంలో అనహజం ఏమీలేదు. ఎందుకంటే, అయవిరుద్ధ పెద్దిరెడ్డిలో పిసిసి. అధ్యక్ష పదవి స్వీకరించే విషయంలో ప్రకాశరావు రాజీనామాచేసినప్పటినుంచి, కాక్కా తికంగా స్పీకరు బాధ్యతలు నిర్వహిస్తు

—కొరవ 9 వ పేజీలో

SWARNA FINANCE AND INVESTMENT
NELLORE

Why settle for less
When you can earn more!
Swarna pays interest upto 25%.
For further details contact

Manager
Swarna Finance & Investment
16/1082 Trunk Road, Nellore-1

H. H. 66, M. G. Road, Bangalore.

Branches :- New Delhi, Calcutta, Madras, Madhurai, Coimbattore, Ernakulam, Trivandrum, Pondichery. Hyderadad, Kurnool, Vijayawada & Kakinada.

పాతాళగంగను
పైకి తేవాలా?

ముదరే ఎండలకు
బెదరవద్దు-
మంచినీటి కరువని
వెతజెందవద్దు!
250 అడుగుల
లోతుకైనా వెళ్ళి
మంచి నీళ్ళను
పైకి తీస్తాం.



నీటి కొరతకు, నీటి కొరకు సంప్రదించండి
ఎస్. ఎస్. బోర్‌వెల్స్
కామాక్షినగర్ - సంతపేట
నెల్లూరు - ఫోన్ : 3322
-పి. శివవరప్రసాద్,
మేనేజరు.

విజయలత
షాపింగ్ కాంప్లెక్స్
(బృందావనం పెట్రోలు బంక్ ప్రక్కన)
మజేదారుపేటరోడ్డు : : నెల్లూరు

ఈ షాపింగ్ కాంప్లెక్స్‌లో అన్నివనతులు గలిగి
అన్నివ్యాపారములకు అనుకూలమైన కొన్ని
షాపురూములు ఖాళీలు గలవు.

కావలసినవారు వెంటనే సంప్రదించండి.

ఫోన్ : 3499

సంప్రదించు వేళలు :
ఉదయం 9 గంటలలోపు
రాత్రి 8 గంటల పైన

'లోకాయుక్త'

ఎన్నాళ్ళగానో ఎదురుచూసిన 'లోకాయుక్త' బిల్లు రానేవచ్చింది. రాదాపు ఒకటన్నర సంవత్సరం కింతకు, అంజయ్య ముఖ్యమంత్రిగా వున్నరోజుల్లో, ప్రస్తావనకువచ్చినబిల్లు ఇది. అధికారంలో వున్నవారు అవినీతికి పాల్పడితే, వారిని శిక్షించడానికి ఉద్దేశించిన ఈ బిల్లు అప్పట్లో జాయింట్ సెలెక్ట్‌కమిటీకి పరిశీలనకు పోవడంవల్ల వెంటనే కావడం కాలేక పోయింది. తర్వాత యిన్నాళ్ళకు దానికి కాపవిముక్తికల్గి, మొన్న ఉభయ కావసభల్లోనూ ఆమోద ముద్ర పడింది.

అవినీతికి పాల్పడిన మంత్రులు, కావసభ్యులు, మునిసిపల్ కార్పొరేషన్ మేయర్లు, ప్రభుత్వ కార్యదర్శులను శిక్షించడానికి ఉద్దేశించిన ఈ బిల్లు పరిధిలో ముఖ్యమంత్రి లేకపోవడం తీవ్రవిమర్శలకు గురి అయింది. విజయానికి ముఖ్యమంత్రిని కూడా ఈ బిల్లుక్రిందికి తీసుకవచ్చి వుంటే, సమంజసంగా వుండేది; అవినీతి పరులైనవారు- వారు ఎంతటి శక్తిమంతులైనావరే- చట్టంముందు వనూములేవని, చట్టానికి ఎవరూ అతీతులు కారని విరూపించినట్టయి వుండేది. 'ముఖ్యమంత్రిమీద ప్రధాన మంత్రి చర్యతీసుకుంటా' రని ముఖ్యమంత్రి వెంకట్రామ్ యిచ్చిన వివరణ ఎంత అర్థహీనమైందో ఆయనకైనా తెలియకపోలేదు. అనుమాటకొస్తే, మంత్రుల మీద చర్యతీసుకోడానికి ముఖ్యమంత్రి లేడా?

లోకాయుక్తబిల్లును ప్రవేశపెట్టి వందుకు ప్రభుత్వాన్ని అభినందించవలసిందే. కాని దీన్ని ఎంతవరకు వ్రక్షంగా విజయతీరా అమలుజరపగలరన్నది మాత్రం సందేహంగానే మిగిలిపోతూంది. అయం గొప్పదే

జనవాణి

కావచ్చు: కాని దాన్ని చిత్తశుద్ధితో, నమదృష్టితో, వ్యాయబుద్ధితో అమలుజరపకపోతేనిరర్థకం, నిష్ప్రయోజనం అవుతుంది. అంతేకాదు; ఒక్కొక్కసారి ఉన్నకార్యంకూడా క్షుద్రప్రయోజనాలకు ఉపకరిస్తుంది: స్వార్థపరులమకూడా తీరుస్తుంది. 'లోకాయుక్త' అటువంటి పెడదోవకు మరజాతుందేమోనన్న అనుమానాలకు కారణం ఈనాటి పాలకవర్గ వైఖరే!

అవినీతిని అరికట్టడం, అవినీతిపరులను శిక్షించడమే ప్రభుత్వపరమోద్దేశమైతే, చరిత్ర ఈ గతి పట్టివుండదు. ఈనాటి ప్రభుత్వంలో కీలకమైన స్థానాల్లో వున్నవారిపై వచ్చిన అరోపణలను- పహేతుకమైన అరోపణలను- పైకం పెడచెవినిపెట్టిన ప్రభుత్వం, మంత్రులలో అవినీతిని అరికట్టుందంటే నమ్మడం ఎట్లా? ఇటీవలి రోజులలో మంత్రులు తదితరులపై పత్రికలలోనేకాక, కావసభలోకూడా వచ్చిన అరోపణలను ముఖ్యమంత్రి ఒకేఒకమాటతో త్రోసిపుచ్చారు. కనీసం వ్యాయవిచారణ జరపడానికి, విజానాలు తెల్పడానికైనా అయన సిద్ధంకాలేదు. తన మంత్రిపర్గ సహచరుల మీద వచ్చిన అరోపణల విషయంలో యింత పాక్షికంగా వ్యవహరించిన ముఖ్యమంత్రి లోకాయుక్తమ విజాయితీతో అమలుజరపగలరని అనుకోవడం పేరాశకాక మరేమవుతుంది? అవినీతికి రక్షణకల్పిస్తున్న ప్రభుత్వం శిక్షిస్తుందంటే ఎట్లానమ్మాలి?

పైగా ఈలోకాయుక్త కడకు కాంగ్రెస్ అంతఃకలహాలలో కక్షలు తీర్చుకోడానికి, వరవ్యరంగొంతులవారుక్కోడానికి ఒక ఆయుధమవుతుందా అనే అనుమానంకూడా లేకపోలేదు.

ఈ వంకయాలను వండిగ్గాల వచ్చినట్టే 'లోకాయుక్త' అధిగమించవగలదని; అది విజాయితీకో, చిత్తశుద్ధితో నిష్పాక్షికంగా అమలుకాగలదని అనుకోవడం ఒక్కటే యిప్పుడు మనం చేయగల్గింది!

ఈ పర్మిట్లు బెడద తొలగించలేరా?

ముద్రానంటి ఇతరరాష్ట్రాలకు ఎగుమతి చేసుకొనే ధాన్యానికి పర్మిట్ల పద్ధతి రద్దుచేయాలని రైతులెంత రవ్వపెట్టినా, ప్రభుత్వానికి వీమాత్రమ్టుకూడా లేకపోవడం వివిత్రంగావుంది. పర్మిట్లను ఎట్లా విడుదల చేయాలనే విషయంపైనే కలెక్టరు వివ్నమొన్నటిదాకా ఒక నిర్ణయానికిరాలేకపోవం యింకా విడ్డూరం!

ఇప్పుడు పర్మిట్లు కాపిల్దార్లు ఇస్తున్నారు. కావీ వారంలో వాలుగురోజులు కాపిల్దార్లు క్యాంపుల పాకులో వో, కావ్యరెమ్మల తోవో ఆఫీసులో వుండడంలేదు. దీనివల్ల పర్మిటు తెచ్చుకోవాలంటే ఇతరపనులన్నీ మాని వారంరోజులపాటు తాలూకాఫీసు చుట్టూ ప్రదక్షిణచేయాల్సివస్తుంది. ఆఫీసు సిబ్బందికూడా పర్మిట్లకోసం రైతులను జలగల్లా పట్టిపీడిస్తున్నారు. తంటాలుపడి పర్మిటు తెచ్చుకొన్నా, దాంట్లో వున్న హొరహొటు కవ్వించినా వెక్కిపోస్టుల దగ్గర వానాయిక్కట్లపాల్జేస్తున్నారు. ఒకపర్మిటు మీద నందురులేదన్న పాకుతో వెక్కిపోస్టులో రు 600 లు అడిగారట. ఇవ్వకొందే లారీబాడుగ, అంతకు మించిపోతుంది. ఇస్తే రైతుకు నష్టం. ఎట్లా బావాలి?

ఇపర్మిట్ల ఇక్కట్లు-కలెక్టరుగారు అలకిస్తారా?

కావలి —పి. సుబ్బరాయుడు.

మొలగనూరు -టి. వెంకటకృష్ణారెడ్డి

—కారవ స్టే9వ పేజీతో

బ్యాంకు డిపాజిట్ కలెక్టర్లగోడు

జాతీయ బ్యాంకులలో రాదాపు 20 సంవత్సరాలనుంచి దినవరి డిపాజిట్ల వసూలు నభకంనుంది. దేశంలోని అన్ని బ్యాంకులలో కలిసి రాదాపు 50 వేల మంది యువకులు అన్నిడీ ఉద్యోగాలలో వున్నారు.

విజయచంద్ర టెక్స్‌టైల్స్

బ్రంకురోడ్డు :: నెల్లూరు

ప్రథమ వార్షికోత్సవము

11-9-82 తేది శనివారం జరుగును.

తామెల్లరు విచ్చేసి వార్షికోత్సవమును జయప్రదంచేయ ప్రార్థన.

మాషాపు ప్రారంభించి సంవత్సరమేయైనా, మా యందు ఎంతగానో అభిమానంచూపి మా వ్యాపారాభివృద్ధికి తోడ్పడివారు. వారికందరికీ ఈ మా పండుగదినాన హృదయపూర్వకమైన అభివందనములు తెలియజేసుకుంటున్నాం

అన్నిరకముల చీరలు, సూటింగ్స్, షర్టింగ్స్ వెంకటగిరి చీరలు సరసమైనధరలకు లభించును.

ఒకపర్యాయం విచ్చేయండి!

యం. సంజీవరావు,

ప్రొప్రయిటర్.

'కాశ్మీర్ సింహం' కన్నుమూసింది!



కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్‌మహమద్ అబ్దుల్లా (77) 9 తేది కన్నుమూశాడు. కొన్నిరోజులక్రితం ఆయనకు గుండెపోటు వచ్చింది. కోలుకొంటున్నారవ్వారు; అంత లోపే హఠాత్తుగా మృత్యువు తలుపు తట్టింది.

'కాశ్మీరీసింహం' అనిపించుకున్న షేక్‌అబ్దుల్లాదాదాపుఅర్ధశతాబ్దంకాశ్మీర్‌కు మకుటంలేని మహారాజుగా వెలిగాడు. పదవిలోవున్నా, లేకున్నా, కాశ్మీర్‌కు ఆయన తిరుగులేని నాయకుడు.

ఇటీవల షేక్ అబ్దుల్లా తన అల్లుడు గులాం మహమద్‌షాను మంత్రివర్గం నుంచి తొలగించి, తన కుమారుడు షేక్ ఫరూఖ్ అబ్దుల్లాకు మంత్రిపదవి ఇవ్వాడు. ఆ మార్పుతో అబ్దుల్లా వారసత్వం అల్లుడినుంచి కుమారుడికి వంక్కమించిందని పరిశీలకులు భావించారు షేక్ అబ్దుల్లా మరణాంతరం ఫరూఖ్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో ఆ ఊహ నిజమైంది.

గవర్నమెంటు ఐ.టి.ఐ.లలో సీట్లు రానివారికి

విజ్ఞప్తి

ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మరియు ప్రభుత్వ ఉద్యోగస్తుల కుమారులకు, 50% ఫీజు తగ్గింపులో సీట్లు ఇచ్చుచున్నాము. వెంటనే మమ్ము సంప్రదించండి.

శ్రీ సర్వోదయ ఐ.టి.ఐ

బారకాసు, నెల్లూరు

ఫోన్ నెం. 5569

Estd : 1980 Phone : 5199

Dr. SARVEPALLI RADHAKRISHNAN

College of Commerce

Karnala St. (opp: Town Hall) Nellore-

After successful Coaching for 100 Students in 6 batches of 20 Nationalised Banks, we are starting classes for !

Bank Clerks

STATE BANK OF INDIA (1285 Posts)

RESERVE BANK OF INDIA (55 Posts)

Classes from 10-9-82 Reserve your seat to-day

Admission Interviews will be held on 10-9-82 for M. Com., A. C. S., (Inter)

P. KRISHNA MURTHY,
M. Com., I.C.W.A.I. (Inter)
Director of Studies

బ్రిటన్‌లో భారతీయులకు భద్రతలేదు!

తప్పుచేయనివాడు వుండడు కాని, తనతప్పును ఇతరులు ఎత్తిచూపితే, దానిని వక్రీకామ్యంగా గ్రహించక, తన తప్పును దిద్దుకునేవాడే ధన్యుడు. అట్టి ధన్యజీవులంజాతి బ్రిటిష్ ప్రజ.

ఇందుకు ముఖ్యకారణం అక్కడి విశ్వ విద్యాలయ పార్టీలు, నాయకులు, ఆ స్పా వెల్ మొసే వంటి నాయకులు. జాతిద్వేషాన్ని రెచ్చగొట్టే పక్షాలు ఆంగ్లసీమలో తలఎత్తగానే, వాటి దుష్ప్రభావంవలన దేశం దెబ్బతిన్నది పరువుపోయింది. అసంగతి గ్రహించి, కన్సర్వేటివ్‌పార్టీ నాయకులు లేబరుపార్టీ నాయకులు పరిస్థితిని చక్క

ఆంగ్ల-ఆంగ్లేతరసీమలనుంచివచ్చి కాపురం చేస్తున్న ఆంగ్ల-ప్రజలు కలిసిన సమావేశాలలో ప్రసంగిస్తూ, అందరం ఆంగ్లేయులమే అనే భావంతో కలిసిపోవలెననిపలికి అందుకై మనదేశంవంటి దేశాలనుంచివచ్చి కాపురంవున్నవారికి సౌకర్యాలు సమకూర్చి, దుండగులు వారిజోలికిరాకుండా వుండేట్లుచేస్తామని హామీయిచ్చింది.

ఇటీవల 'శెల్ల' ధూర్తుల బృందాలు కొన్ని నానావిధత్వంగా ప్రవర్తించి, భారతీయ తదితర దేశాలనుంచివచ్చి నివాసం వున్నవారికి చాలా బాధను, హింసను కలిగించినారు. అటువంటివారికి వీరూ జవాబు

1981 లో బ్రిటిష్ జాతీయ పౌరసత్వ చట్టం (British Nationality Act) ఒకటి పార్లమెంట్ ఆమోదం పొందినది. అందులో ఆంగ్లసీమలోకి వసలవిమిత్తం వచ్చి కాపురం వుండదలచుకొన్నవారిపట్ల కొన్ని అక్రమపద్ధతులు సమ్మతమైనట్లు అనుభవంద్వారా తెలిసింది.

రాబోవు ఎన్నికలలో లేబర్ పార్టీ గెలిస్తే, (ఇప్పటి బ్రిటిష ప్రభుత్వం కన్సర్వేటివ్ పార్టీకి చెందినది) ఆచట్టాన్ని రద్దుచేస్తానంటున్నది. అంతేగాక తమ పార్టీ హయాంలో పూర్వం 1971 లో ఆమోదంపొందిన ఇటువంటి చట్టాన్ని కూడా రద్దుచేస్తుందట. అనుభవంద్వారా, తెలిసిన లోపాలనుదిద్ది కొత్తచట్టాన్ని రూపొందిస్తుందట. (ఆ రెండు చట్టాలలో పేర్వేరు అంశాలున్నందువల్ల రెండూ వివాదాస్పదమైనవి.)

★ ★ చుండి జగన్నాథం ★ ★

అదే గనక జరిగితే, మన స్వరాజ్య ప్రాప్తిలో, బ్రిటిష్‌లేబర్‌పార్టీ సంపాదించు కున్న కీర్తికంటే ఘనతరమైన కీర్తిని ఆ పార్టీ సంపాదించుకుంటుంది. ఇక మన ప్రజలకు, ఆంగ్ల ప్రజలకు ఎడబాటే వుం

డదు. ఉభయులు కలిసి, ఐక్యరాజ్య సమితి స్థాయిలో, ఇతరత్రా అభ్యుదయ పంథాలకు ఎంతైనా దోహదంచేయగలరు.

ం ం ం

పోలాండ్‌లో మళ్ళీ స్వతంత్ర కార్మిక - కర్షక శక్తి సత్యాగ్రహంచేసే సూచనలు కన్పిస్తున్నవి. కమ్యూనిజం ఒక

—కొరవ 10 వ పేజీలో

దిద్ది మళ్ళీ స్వదేశప్రతిష్ఠను పునఃసంపాదన ప్రతిష్ఠాపనచేసినారు. ఈ చేయడంలో ఒకరితో ఒకరు పోటీపడినారు.

ఇటీవలనే ఇంతకుముందు ఒకవార్తను వింటిమి. బ్రిటిష ప్రధాని, విదుషీమణి, శ్రీ ఆంబిబారని నిరూపించిన వారిమణి, చెప్పినారు. కడపట, అధికార్ల గట్టి పటుదలవల్ల పరిస్థితి చల్లబడింది. అంతట, బ్రిటిష్‌ప్రధాని, అందర్నీ కలిసిన ఆంగ్లేయుల సమావేశాలలో ప్రసంగించడం, జాతిద్వేషం నిర్మూలంకావాలని చెప్పడం జరిగింది.

జాంబియాలో నెల్లూరు ఆడిటర్

జాంబియాలో చార్టెడ్ అకౌంటెంట్‌గా వున్న నెల్లూరు యువకుడు శ్రీ కోడూరు ప్రభాకరరెడ్డి (31) చిన్నవయస్సులోనే ఉన్నతస్థితి సంచుకొన్న ప్రతిభాశాలి.

ఏ దేశ మేగినా

ఆయన స్వగ్రామం కోవూరు తాలూకా తాటాకులదిన్నె. శ్రీ కోడూరు రమణారెడ్డి కుమారుడాయన అయన్ను ఇందుకూరుపేట తాలూకా వింతోపు రైతు స్వర్గీయ బుర్రా బలరామిరెడ్డి దత్తుతీసుకొని, పది వించారు, పెంచిపెద్దచేశారు.

ప్రభాకరరెడ్డి కాలేజీచదువు వి. ఆర్. కాలేజిలో సాగింది. బి.ఎస్‌సి. ఫస్ట్‌క్లాస్‌లో పాసయ్యాడు, తర్వాత కొన్నాళ్ళు మద్రాసులో, కొన్నేళ్ళు హైదరాబాదులో చార్టెడ్ అకౌంటెన్సీ చేశాడు. సాధారణంగా బి. కామ్. పట్టభద్రులు సి. ఏ కి చెబుతుంటారు. కాని ప్రభాకరరెడ్డి బి ఎస్సీ పట్టభద్రుడై సి. ఎ. చేయడం విశేషం. జాతీయస్థాయిలోజరిగే సి. ఎ. పరీక్షల్లో ప్రభాకరరెడ్డికి పద్నాల్గవ ర్యాంక్ వచ్చింది.

సి. ఎ. పట్టంపొందిన తర్వాత ప్రభాకరరెడ్డి నెల్లూరులో దాదాపు నాలుగేళ్ళు ప్రయివేట్ ప్రాక్టీస్ చేశాడు. అప్పట్లో చార్టెడ్ అకౌంటెంట్‌గా ఆయనకు మంచి పేరు, అనతికాలంలోనే మంచి ప్రాక్టీసు కూడా వచ్చాయి. తర్వాత కొంతకాలం కోవూరు చక్కెరఫ్యాక్టరీలో అకౌంట్స్ ఆఫీసరయ్యాడు.

ఇంతలో 1979లో, జాంబియాలోని ఇండెకోలిమిటెడ్ అనే సంస్థలో అకౌంట్సు ఆఫీసరుగా అవకాశంవచ్చింది. ఆ వ్యాపార సంస్థకు జాంబియా లో శాలావరిశ్రమ లున్నాయి. దేశంలోని పెద్దపారిశ్రామిక సంస్థల్లో ఇదొకటట. జాంబియాలో ఎన్‌డోలా (NDola) అనే నగరంలో ఉన్నాడు ప్రభాకరరెడ్డి.

ప్రభాకరరెడ్డికి 1978 లో పెళ్ళయింది. సర్వజనప్రియుడు, నెల్లూరు మరచిపోలేని సహృదయుడు[illegible] వ్యక్తిగా కలవకూరు వెంకురెడ్డి (కె. వి ఆర్) కుమార్తె యమున ఆయన సతీమణి. వారికిప్పుడొక కుమారుడు, ఒకకుమార్తె. అందరూ జాంబియాలో వుంటున్నారు.

చార్టెడ్ అకౌంటెన్సీలో ప్రభాకరరెడ్డికి గొప్పభవిష్యత్తుంది.



భూమి అమ్మకం వేలం ప్రకటన

నెల్లూరుజిల్లా, నెల్లూరు తాలూకా నెల్లూరుటౌన మూలపేటలో వేంచేసియుండు శ్రీకృష్ణధర్మరాజస్వామి దేవస్థానము హక్కు, అనుభవములో గల ఈ క్రింది వివరించిన షెడ్యూలు దాఖలా భూమిని తేది 22—9—82 బుధవారము ఉ॥9 గంటలకు సదరు దేవస్థానము ఆవరణములో భూముల అమ్మకమునకు ఎండోమెంట్సు డిపార్టుమెంటు అధికారుల సమక్షమున బహిరంగ వేలము జరుపబడును. కావున పాటలో పాల్గొనదలచినవారు ధరావత్తు క్రింద రూ. 5000-00 లు చెల్లించి పాటలో పాల్గొనవలయును.

— షెడ్యూలు —

ఇందుకూరుపేట తాలూకా కొండాయపాలెం గ్రామం, నెల్లూరుజిల్లా సర్వే నెం. 117. ప్లాటు నం. 19. య 3-40 సెం. మాగాణి భూమి. హద్దులు:- పడమట॥ పంటకాల్వ, తూర్పు॥ శ్రీ గుర్రం వెంకయ్యగారి భూమి, దక్షిణం॥ ఉత్తరం॥ శ్రీకృష్ణ ధర్మరాజస్వామి దేవస్థానం భూమి.

— వేలం పాట షరతులు —

1. పాటలో పాల్గొనదలచినవారు రూ. 5000/- లు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలయును.
2. ఈ వేలం పాట ఎండోమెంట్సు డిపార్టుమెంటు అధికారుల సమక్షములో జరుపబడును.
3. పాట అయిన తక్షణం హెచ్చు పాటదారుడు తన పాట మొత్తములో మొదట చెల్లించిన ధరావత్తుతో సహా ¼ వ వంతు సొమ్ము చెల్లించవలయును. మిగిలిన సొమ్ము హైదరాబాద్ ఎండోమెంట్సు కమీషనరు వారి ఆమోదపు ఉత్తర్వులు వచ్చిన 15 దినముల లోపల చెల్లించి తన స్వంత ఖర్చులతో రిజిస్టర్ చేయించుకోవలయును.
4. పాట జరుపుటకు గాని, ఏ కారణము తెలుపకయే ఆపి వేయుటకుగాని దేవస్థానము ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వారికి అధికారము కలదు.
5. మిగతా వివరములు షరతులు దేవస్థానము ఆఫీసులో తెలిసికొనవచ్చును.

కె. పెంచలయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
శ్రీకృష్ణ ధర్మరాజస్వామి దేవస్థానము.

ఆ చిరునవ్వు వెనక రహస్యం?

మంచి అలవాట్లు మరి! మహికో పరిశోధనలో పెంపొందించబడిన సంకర విత్తనాలే కావాలని కోరుకోవడంలాంటి అలవాట్లు, మహికో సంకర విత్తనాలతో పొలంనిండా పంటలు, జేబునిండా లాభాలు—నోటినిండా చిరునవ్వులు. మంచిలో మంచివి కొనండి—మహికో విత్తనాలు కొనండి.



ఉత్తమవిత్తనములు mahyco® విత్తనములు

తొందరగా పంటకు వచ్చే, ఎక్కువ పంటనిచ్చే, బూజు పట్టడం ఎదుర్కొనే mahyco® ఎమ్ బి ఎచ్-110 సంకర సజ్జలు

విప్లవాత్మకమైన ప్రత్తి పంటకోసం mahyco® ఎమ్ సి ఎచ్-1 ఎమ్ సి ఎచ్-11 సంకర ప్రత్తి

కేవలం 110 రోజుల్లో వచ్చే మంచి మొక్కజొన్న పంటకోసం mahyco® ఎమ్ ఎమ్ ఎచ్-1 సంకర మొక్కజొన్నలు

బ్రహ్మాండమైన జొన్న పంటకోసం mahyco® ఎమ్ ఎస్ ఎచ్-33 ఎమ్ ఎస్ ఎచ్-37 సంకర జొన్నలు.



మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్స్ కం. లిమిటెడ్
పోస్టు బాక్సు నం. 27,
సర్దార్ పటేల్ మార్గ్, జాలనా-431 203

TOM & BAY 6001-TEL

పాఠ్య పుస్తకాల్లో దోషాలు-దోపిడి!

"నన్నెచోడుడుగారు పోతంల్లి కుమారుడు"

వచ్చే తరగతి తెలుగు వాచకం తెరుస్తూనే భక్తుని దర్శనమిచ్చే పై పదరు వాక్యవిన్యాసం చూసి రొంత పంబరపడితిని. ఎందుకంటే, "నన్నెచోడుడుగారు

మాటకచేరి

పోతంబల్లి గారి కుమారుడుగారు" అని రాయినందుకు!

మన పాఠ్యపుస్తకాలు యింత సుందరముదనష్టంగా తయారవుతున్నందుకు ఎవర్నీ అడిపోసుకోనవసరంలేదు. వాటిలో బండబూతులున్నా, పరమసెక్సీపదుకున్నా అమృతప్పులు ఖండ్లకొద్దీ గ్రిల్లా, "దేశాభిమానం నాకు వద్దని" రాసి ఆ మహాకవికి తీరని అపచారం చేసినా, చరిత్ర పేర పచ్చి అబద్ధాలు గుప్పించినా, ఏనాడూ వోరెత్తి అడగని మనం - ఇప్పుడు మాత్రం ఎవర్ని నిందించగలం, ఎట్లా నిందించగలం చెప్పండి?

అసలేనాడైనా మన పిల్లకాయలు చదివే పుస్తకాలేమిటో, అవి వాళ్ళను ఏవిధంగా మలచడానికి, ఎటువంటి అభిరుచులు కల్గించడానికి ప్రయత్నిస్తున్నాయో మనం పట్టించుకున్నామా? పట్టించుకొని వుంటే, నిరుటి ఇంటర్మీడియట్ తెలుగుపుస్తకంలో ఆస్థానకవి దాశరథిగారి నాసిరకం గేయం అచ్చయి వుండేదా? చరిత్ర పాఠాల్లో బండతప్పులు దొర్లుండేవా?

బళ్ళుతెరచి మూడునెలలు దాటుతున్నా యింతదాకా పాఠ్యపుస్తకాలే సరఫరాచేయలేక ఘనత వహించిన మదరాశీ పంక్కరువారు నవ్వులపాలవుతున్న ఈ తరుణంలో - వర్గా యిదేసమయంలో-అమెరికాలో ఏమి జరుగుతుందో తెలుసా? చిన్నచిన్న తరగతులకు చెందిన గ్రంథపుస్తకాల్లో ఏయే పాఠాలు ఉండాలి, ఏవేవి వుండగూడదు-అనే విషయమై బ్రహ్మాండమైన చర్చ సాగుతూంది. టెక్స్టుబుక్ కమిటీలు జరిపే ఈచర్చలకు హాజరు అవుతేస్తే చాలవట్లు వస్తారట; పాఠ్యపుస్తకాలను ఊకకు ఊక తీసి ఏమర్శిస్తారట. ఒకపుస్తకంలో "When Things Go Wrong" అని ఒక పాఠం వుందట: అది అట్లా వుండకూడదు, "When Things Go Right" అన్నదో దీలో వుండాలని కొందరు వాదించారట. "Textbook content shall not encourage lifestyle deviating from generally accepted standards of society" అని టెక్సాస్ స్టేట్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్రకటించిందంటే, పాఠ్యపుస్తకాలమీద శ్రద్ధ ఎట్లాంటిదో చూడండి!

మరి మనం?

• • •

—తరువాయి 12వ పేజీలో

'అవేర్' నిర్మాణానికి అన్నీ అవాంతరాలే!

'అమ్మ పెట్టదు, అడుక్కు తిననివ్వదన్న' సామెతగా ఉంది 'అవేర్' సంస్థ విషయంలో మన ఘనత వహించిన సర్కారువారి ధోరణి. జిల్లాలో తుఫాను బీభత్సం తర్వాత పెద్ద యెత్తున గృహనిర్మాణాది కార్యక్రమాలు ప్రారంభించిన సేవా సంస్థల్లో మొదటిది 'అవేర్' (AWARE) అప్పట్లో రెవిన్యూ మంత్రి శ్రీ జనార్దనరెడ్డి 'అవేర్' అధిపతి శ్రీ మాధవరావు పదేపదే చెప్పి, నచ్చచెప్పి, జిల్లాకు తీసుకొచ్చారు. జనార్దనరెడ్డిగారి ఒత్తిడే లేకపోతే, 'అవేర్' తన కార్యకలాపాలను మచిలీపట్టణం పక్కైరా ప్రాంతాలకే పరిమితం చేసుకుని వుండేదట! ఐతే జిల్లాకు వచ్చినందుకు, తొలిదశలో అధికారులనుంచి మంచి సహకారమే లభించింది. 1979 లో జిల్లాలో 1500 యిళ్ళు నిర్మించడానికి 'అవేర్'కు ప్రభుత్వం అనుమతిచ్చింది ఒక్కొక్క యింటి ఖరీదు నాలుగువేల రూపాయలు: అందులో అవేర్ రు 2000 లు ఉచితంగా యిస్తే, ప్రభుత్వం రు 2000 లు 'మ్యాచింగ్ గ్రాంట్' క్రింద యివ్వాలని ఒప్పందం.

1980 ఫిబ్రవరిలో 700 యిళ్ళు మొదలుపెట్టింది 'అవేర్' వాటిలో ఇప్పటికి దాదాపు 500 యిళ్లమాత్రం మొదలయ్యాయి. సర్కారువారినుంచి తగినంత సహాయమేవుంటే, ఈ ఏడువందలయిళ్ళు ఎప్పుడో పూర్తయి, మిగతా 800 ఇళ్ళు కట్టడంకూడా ప్రారంభించివుండేవాళ్ళు

కాని నిర్మాణం ప్రారంభించిన సంవత్సరానికి-అంటే 1981 ఏప్రెల్ ప్రాంతాల్లో-సిమెంట్ కొరత వచ్చిపడింది.

> **ఇంటింటి రామాయణం-4**

దాంతోపాటు అప్పటి హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఎస్. కె. మురళీధరరావు 'అవేర్' మీద అలిగికూచున్నారు. కారణాలు మనబోంట్లకు తెలిసే వీలు లేకుండా; ఏమైతేనేం, అందువల్ల 'అవేర్' గృహనిర్మాణపథకానికి 'ఫుల్ స్టాప్' పడిపోయింది. ఇళ్ళుకట్టడం బాగాలేదనే కారణంతో, 1981 మేలో మురళీధరరావుగారు నిర్మాణం నిలుపమని 'అవేర్'ను ఆదేశించారు.

అంతే, అప్పట్నుంచి మొత్తం కార్యక్రమమే మూలబడిపోవడమేగాక, ప్రభుత్వ వైఖరివల్ల 'అవేర్' నిర్వాహకులకు కూడా నిరుత్సాహం కల్గింది. ప్రభుత్వం నుంచి రావలసిన సిమెంటురాకపోవడంతో ఇళ్ళు అసంపూర్తిగానిలబడిపోయాయి, తర్వాత కలెక్టరు హెచ్. కె. బాబు ఆ యిళ్ళు ఎట్లాగయినా పూర్తిచేయించాలనే పట్టుదలతో సిమెంటయితే మంజూరుచేశారుగానీ, ఆ సిమెంట్‌ను నిల్వచేసుకోడానికి తగిన గోడౌన్ లేకపోవడంతో, సిమెంట్ కొరత కొరతగానే మిగిలిపోయింది; అది ఈనాటికీ కొరతగానేవుంది.

తొలిదశలో నమ్రతశిరాలికి ఐదు కిలోమీటర్లలోనే 'అవేర్' గృహనిర్మాణ పథకం అమలుజరిగింది. ఆవిధంగా 'అవేర్' చేపట్టిన గృహనిర్మాణ పథకం పూర్తిచేసిన యిళ్ళవివరాలు ఇవి-

ఊరు	నిర్మించ దలచినవి	పూర్తయినవి
దుగరాజపట్నం	46	46
రామతీర్థం	108	108
ఈటుకూరు (శంకర్‌నగర్)	128	112
ఈటుకూరు (ఇందిరానగర్)	124	84
జవకపల్లె	172	76
గోగులపల్లె	150	70

ఈటుకూరు శంకర్‌నగర్‌లో 16 యిళ్లకు పైకప్పులేక నిలిచిపోయాయి; తలుపులు, కిటికీలు కూడా బిగించలేదు. ఇందిరానగర్‌లోకూడా 60 యిళ్ళకు లాదు జరగలేదు. జవకపల్లె గోగులపల్లెల్లో కూడా అసంపూర్ణంగావున్న యిళ్ళకు పైకప్పు వెయ్యలేదు.

ఇదంతా సిమెంటు కొరతవల్ల వచ్చిన చెదర, సిమెంట్ సరఫరాచేస్తే, మొండిగోడలుగా వున్నయిళ్ళనైనా పూర్తిచేయాలని 'అవేర్' సంకల్పం.

పోతే, ఇక 800 యిళ్ళన్నాయికదా వాటి మాటేమిటి-అంటే, 'అవేర్' సంస్థ వాళ్ళుగూర్చి ఏమంత ఉత్సాహంగా కనపడ్డంలేదు. రెండేళ్ళక్రితం ఒక్కొక్క యింటికి 4000 రూపాయలనుకొన్నారు, కాని ఇప్పుడు అనాలుగువేలు ఏమూలకు? కనీసం రు 5500 అయినా లేనిదే ఇల్లనదగిన వస్తువు తయారుకాదు. అనలిప్పుడు నాలుగువేలతో కట్టించిన ఇళ్ళు కూడా అంతంతమాత్రంగానే వున్నాయి. రెండేరెండుగదులు. ఒకటి 12 అడుగుల పొడవు. 8 అడుగుల వెడల్పు; మరొకటి 8 అడుగుల పొడవు. 6 అడుగుల వెడల్పు. అవి చాలడంలేదు. పైగా గాలి, వెలుతురు వచ్చేగదులుకావవి. అందువల్ల ఇళ్ళుతీసుకొనేవారుకూడా అయిష్టంగా కనబడుతున్నారు చిటమ్మిట్మిమంచి, లోపలి తట్టు సిమెంటు పూతలేదు. అందువల్ల యిళ్ళు చూడ్డానికి అసహ్యంగా వుండడమేగాక, వానకురిస్తే యిళ్లు వురుస్తున్నాయి కూడా!

మరి మిగిలిన 800 యిళ్ళు పూర్తిచేయాలంటే, ఒక్కొక్క యింటికి రు5500 అయినా కావాలి. ఐతే అందులో సగం ప్రభుత్వం యిస్తుందా? ఇస్తేగాని 'అవేర్' ఆ యిళ్ళుకట్టించేపనికి పూనుకొన్నట్టు కనబడడంలేదు. 'అవేర్'ను జిల్లాకు తీసుకొచ్చిన జనార్దనరెడ్డి శ్రద్ధ వహించి, మంజూరుచేస్తే ఆ యిళ్ళు పూర్తవుతాయి లేకపోతే ఇక వాటికి తిలోదకాలు యిచ్చుకోవల్సిందే.

-తరువాయి 12వ పేజీలో

పాపం పండి బ్రద్దలవుతుంది-దొంగ వ్యాపారం అంతమవుతుంది



- పచ్చని చెట్టుకు పురుగు పడితే మొండి మోడయిపోతుంది. అలాగే దొంగ వ్యాపారం మూలకంగా దేశపు ఆర్థిక వ్యవస్థ గుల్లయిపోతుంది.
- ఈ చిన పురుగుని పెరగనివ్వకండి. సర్వనాశనానికి ఇదే మూలకారణం. పెరిగే ధరల అగ్నిలో యిదే ఆజ్యం పోస్తుంది.
- దీని నెదుర్కొనటానికి అవశ్యక సరుకుల చట్టం, బ్లాకు మార్కెట్టు నిరోధక మరియు అవశ్యక సరుకుల సప్లై చట్టం వసైరాలను గట్టిగా అమలు జరుపుతున్నారు.

దీని వల్ల సమాజానికీ ఆర్థిక వ్యవస్థకీ లాభం కలుగుతుంది

ఇంకా ఎక్కువ వివరాలకు ఈ కూపన్ వాడండి

ఆర్. రామనాథన్,
అసిస్టెంట్ ప్రొడక్షన్ మేనేజర్,
35, హడోస్ రోడ్డు, గ్రౌండ్ ఫ్లోర్,
బ్లాక్ నం. 5, శాస్త్రి భవన్,
మద్రాసు-600 006.

కొత్త 20-అంశాల కార్యక్రమం గురించి ఎక్కువ వివరాలు తెలుగు ఇంగ్లీషు పుస్తకాలు దయచేసి నాకు పంపండి.

పేరు ______
చిరునామా ______
______ పినకోడ్ ______

కొత్త 20 అంశాల కార్యక్రమం

davp 82/189

చాలీచాలని ఎస్టిమేషన్ - కంట్రాక్టరు వాటాపోతే

ఇక మిగిలేది ఇళ్లా? పిచ్చుక గూళ్లా?

కృష్ణాపట్నంలో పేదవాళ్ళకు 85 శాశ్వత గృహాలు నిర్మింపబడ్డాయి ఒక్కో దాని ఖరీదు రూ. 4500. వీటి స్థితిగతు లను గూర్చి ఆ గ్రామ సర్పంచ్ శి నాగ భూషణం వివరంగా వ్రాస్తున్నాడు. అయన జాబు సారాంశం ఇదీ-

"అల్లుడు రామకృష్ణయ్య కంట్రాక్టర్ మామ సూపర్వైజర్ సుబ్బారావు పర్య వేక్షణలో నిర్మాణం!, అని ప్రారంభిం చాడు సర్పంచ్, ఆరామకృష్ణయ్య ఎవరో ఈ సుబ్బారావు ఎవరో, ఆకథా కమా మీషు ఏమిటో మనకు తెలియదు.

ఇక ఆ ఇళ్ళ పైభాగాన్ని గూర్చి ఆయ వర్ణిస్తాడుగదా: వర్షంకురిస్తే ఇంటి పైభాగం, అంటే శ్లాబ్, పెలిచి ఇళ్ళన్నీ వురుస్తున్నాయి. బేస్మెంటు లోతులేదు; పై పైన్నే కట్టారు; వర్షాకాలంలో చుట్టూ నీళ్ళునిలిచి, ఇండ్లు ఎక్కడ కూలిపోతాయో నని భయంగా వుంది. కొన్ని ఇండ్లు అప్పుడే పగుళ్ళుతీశాయి. కట్టుబడిలో ఇసుకపాలు ఎక్కువ. ఇవన్నీ వ్రాస్తూ నాగభూషణం చివర్న ఈ విధంగా అంటాడు: ఇప్పటికి వాటికి సంవత్సరా లైంది, వానకురిసి పైభాగం కమ్మి చువ్వపట్టి బద్దలుగా పగిలి ఇండ్లు కుప్ప కూలే ప్రమాదం వుంది. వెంటనే చర్య

> కృష్ణాపట్నమే
> కాదు, అన్ని
> కాలనీలూ అంతే!

తీసుకోవలసినదిగా కోరుతున్నాము అంటు న్నాడతను.

ఇకాలనీకి గతసంవత్సరం రెవిన్యూ మంత్రిచేత ప్రారంభోత్సవం జరిగిందట. అప్పుడే కాలనీవాసులు తమలోపాలనుగూర్చి ఆ. ఆ. గారికి మొరపెట్టుకున్నారట. గత నెలలో కలెక్టరు కుమారి సుజాతారావు గారు వెళ్ళినపుడు విన్నవించుకున్నా రట, కాని ఇప్పటివరకు ఎటువంటిచర్యా లేదని ఆ సర్పంచ్ ఆవేదన వెలిబుచ్చు న్నాడు

కృష్ణాపట్నం కాలనీ మేము చూడ లేదు. అటువంటి పరిస్థితిని దర్శించేభాగ్యం మాకు కలుగలేదు. అందువల్ల సర్పంచ్ ప్రకటనమీద మేము ఆమోదముద్రవేయ డానికి సందేహిస్తున్నాము. కాని ఇతర కాలనీలను చూస్తున్న అనుభవంద్వారా కృష్ణాపట్నం సర్పంచ్ ఆరోపణలను నమ్మవలసిరావడమేకాదు, ఆయన చాలా తక్కువగా చెప్తున్నాడనిపిస్తుంది.

అసలు బలహీనవర్గాల పథకమే అస్త వ్యస్తంగా తయారైంది; అమ్మ అబ్బలేని అడిగేవాళ్ళులేని అందరి సొమ్మయింది. మొట్టమొదట మొదటిదశలో నిర్మాణమైన 200 శాశ్వత గృహాలను సావధానంగా తరువాత మంజూరులుకాని, నిర్మాణాలు కానివాటిని చూస్తే, ఒక్కొక్క కాలనీదిఒక్కొక బాధామయగాథ అవుతుంది; కష్టాలకన్నీ

—తరువాత 10వ పేజీలో

నెల్లూరీయుడికి గౌరవఖడ్గం

నావికాదళంలో అత్యున్నతగౌరవ నిచ్చే మైన గౌరవ ఖడ్గాన్ని (Sword of Honour) స్వీక రిస్తున్న ఈయువకుడు నెల్లూరీయుడు ముక్కుకు సూటిగా వెళ్లే ఇంజనీరుగా ప్రసిద్ధి చెందిన శ్రీ ఎస్. వి. సోమ యాజులు కుమారుడు వెంకటరమణ మూర్తి.



పదేళ్ళ క్రితం రమణమూర్తి సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షల్లో ఆరు కేంద్రాలకు ప్రథముడుగా వచ్చి నప్పుడు మా పాఠకులకు పరిచయం చేశాం. తర్వాత పూనా నేషనల్ డిఫెన్సు అకాడమి పరీక్షలో దేశం మొత్తమ్మీద ప్రథమస్థానం పొంది నప్పుడుకూడా రమణమూర్తిని అభినం దించాము. ఇప్పుడు రమణమూర్తి మరొకసారి మన జేజేలు అందుకొంటు న్నాడు.

నేషనల్ డిఫెన్సు అకాడమీలో మూడేళ్ళ శిక్షణ తర్వాత రమణ మూర్తి నావికా రంగాన్ని (Navy) ఎన్నుకొని, అందులో శిక్షణ పొందు తున్నాడు అది కూడా యిప్పటికి చాలవరకు పూర్తయింది; ఇక కొన్నా ళ్ళలో ఆయన శిక్షణ పూర్తిచేసుకొని, సబ్ లెఫ్టినెంట్ స్థాయిలో నావికా

—తరువాత 13 పేజీలో

ఆత్మకూరు ఇంటిపన్నుల గోడు!

ఆత్మకూరు గ్రామపంచాయితీ ఇంటి పన్ను రివిజన్ అవకతవకగా జరిగిందని గ్రామస్థులు కొందరు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు.

ఆత్మకూరు మేజరు పంచాయితీ. దీనికి ఇంటి పన్నులమీదనే 70 వేల రూపాయలు ఆదాయం వస్తున్నదట. ఇప్పుడు చేసిన రివిజన్వల్ల పంచాయితి ఆదాయం లక్షా 20 వేలకు పెరిగింది. ఆదాయం పెరిగితే మంచిదేగాని, ఈ పెంపకంలో కొందరిపట్ల అక్రమంగా వ్యవహరించారని, కొందరిని మాత్రం ప్రత్యేక అభిమానంతో చూశారని వీరి ఆరోపణ.

గ్రామంలోని సినిమాహాళ్లకు రెండిం టికి పన్ను తగ్గించారట హోస్టాఫీసు, బ్యాంకులకు బాడుగకు ఇచ్చిన ఇళ్ళకు పన్ను తగ్గించడంగాని, లేదా అసలు పెంచకుండటంగాని చేశారట. వీళ్ళతో పాటు కొందరు సంపన్నులకు, పలుకుబడి కలిగినవారికీకూడా మినహాయింపు లిచ్చారట.

ఇక్కడతో ఆగినా ఇబ్బందిలేదు కాని, ఏదిక్కులేని వారిమీద భరించలేనంత పన్నులు రుద్దారట. ఒక్కొక్క ఇంటికి వందలలో పెంచారట.

ఈ విచక్షణ రాజకీయ దురుద్దేశంతో జరిగిందని కలెక్టర్ విచారించి, మళ్లీ రివి జన్ చేయించాలని గ్రామస్థులు కోరు తున్నారు.

జిల్లావార్తలు

విద్యానగర్ రోటరీ

విద్యానగర్ రోటరీక్లబ్బు కొత్త కార్యవర్గం ఇటీవలే ప్రమాణస్వీకారం చేసింది. అధ్యక్షుడుగా శ్రీ వి విజయ సారథి, కార్యదర్శిగా శ్రీసి వి శేషసాయి, పదవి స్వీకరించారు.

బల్లవోలు బస్సు

గూడూరు తాలూకా బల్లవోలునుంచి గూడూరుకు ఒక బస్సువుంది ఇటీవల దానిని గుమ్మళ్లదిబ్బవరకు పొడిగించా రట. అప్పటినుంచి ఆబస్సు బల్లవోలుకు రావడంమానేసిందని యాత్రీకులు ఫిర్యాదు చేస్తున్నారు. అదీగాక, అది డొక్కుబస్సట - నెలకు మూడుసార్లైనా బోల్తాపడ్తుందట. అటువంటి బస్సును మా గ్రామాలకు తోలితే, మేము చావాల్నా, బ్రతకాల్నా అని ప్రశ్నిస్తారా యువకులు.

సూళ్లూరుపేట

యువకుల విరాళం

యంగ్మెన్ రిక్రియేషన్క్లబ్ జూని యర్ కాలేజిలో ఒక అదనపుగదిని కట్టి స్తున్నది. దీనికి 30 వేలు ఖర్చవుతుంది. ఇంటర్సీట్ల రద్దీ నివారించడానికి ఆయువ కులుచేస్తున్న ఈప్రయత్నం హర్షణీయం. ఈక్లబ్కు శ్రీ బద్దెపూడి వేణుగోపాలరెడ్డి అధ్యక్షుడు.

మన్నారుపోలూరు

టీచరులేని స్కూలు

సూళ్ళూరుపేట తాలూకా మన్నారు పోలూరు హైస్కూలుకు నాలుగైదు నెలల నుండి సైన్సు టీచర్ లేడట. ఎప్పుడు వస్తాడో, అసలు వస్తాడో రాడో కూడా తెలియదట. జి ప. అధికార్లకు చెప్పుకోవ టమేకాని, ప్రయోజనం వుండటం లేదంటున్నారు.

ఈ స్కూలుకు చాలినంత భవనం వుందిగాని, ఒక్క క్లాసురూములో నూ బెంచీలులేవట. కనీసం నేలబల్లలుకూడా లేవట. పిల్లలంతా నేలమీదే కూర్చుం టున్నారట.

రాపూరు సాహితీసమితి

సాహితీసమితి సమావేశాలు 25 తేది జరిగాయి. రాపూరు జూనియర్ కాలేజి వ్యవస్థాపకుడు శ్రీ సి వి. కృష్ణయ్య దీనికి ముఖ్య అతిథి. ప్రిన్సిపాల్ శ్రీ సి.

—తరువాత 13 పేజీలో

విజి వాచ్ ఏజెన్సీస్

ALLWYN WATCHES (JONCE SEIKO)

పినాకినీ సూపర్ మార్కెట్

నెల్లూరు — ఫోన్: 4234

సేల్సు అండ్ సర్వీస్

SRI SARVODAYA I.T.I NELLORE A.P.

TECHNICIANS MOVE INDUSTRIES

శ్రీ సర్వోదయ ఐ. టి. ఐ.

(భారత ప్రభుత్వముచే గుర్తింపబడినది)

దారకాను - నెల్లూరు.

క్రమశిక్షణతో కూడిన ఉన్నత విద్య-

అతి తక్కువ ఫీజులు

సగర్వముగా ప్రకటించుచున్న మా సంస్థనుండి ఉత్తీర్ణులైన ఉపయుక్తమైన ఉద్యోగములుచేయుచున్న కొందరు విద్యార్థులు.

1. శ్రీ షేక్. ఖలీలుల్లా, షార్ ప్రాజెక్ట్.
2. శ్రీ టి వి. రమేష్బాబు, షార్ ప్రాజెక్ట్
3. శ్రీ యస్. రమేష్బాబు, యస్ వి. యూనివర్సిటీ
4. శ్రీ ఎ. రమణకుమార్, యస్. వి. దేవస్థానం, ద్వారకా తిరుమల
5. శ్రీ యం. డి. అమీర్ఖాన్, A. P. F. D C. సూళ్ళూరుపేట.
6. శ్రీ ఎ. మురళీకృష్ణ, పంచాయతీరాజ్, కోవూరు, నెల్లూరు.
7. శ్రీ పి. వి గిరిష్బాబు, పంచాయతీరాజ్ , ఆత్మకూరు.
8. శ్రీ పి. కృష్ణారావు, పంచాయతీరాజ్, బుచ్చిరెడ్డిపాలెం.
9. శ్రీ కె. శ్రీనివాసులురెడ్డి, DRDA, నెల్లూరు.

వీరు కాక మా సంస్థ నుండి ఉత్తీర్ణులైన అనేకమంది విద్యార్థులు వివిధ హోదాలలో వున్నారు. విజయవంతముగా కొనసాగుచున్న మా బ్రాంచీలు కర్నూలు, అనంతపురం, ప్రొద్దుటూరులలో కలవు.

క్రమశిక్షణతో కూడిన విద్యకు వెంటనే మా ఐ. టి. ఐ. చేరండి.

నెల్లూరు చిట్టచివర్లు
విలేకరి కబుర్లు

మబ్బే - చినుకులేదు!

నిన్న ఉదయం ఆకాశం మేఘావృతంగా వుంది; చినుకుమాత్రం లేదు. పెనుగాలి వీస్తుంటే వర్షం ఎట్లా వస్తుంది?

మంత్రులు

రెవిన్యూ మంత్రి శ్రీ జనార్దనరెడ్డి కార్యక్రమాలు 11, 12 తేదుల్లో వున్నాయి. కాని అధికారిక కార్యక్రమం రాలేదు. బహుశా జనార్దనరెడ్డి రాకపోవచ్చు.

చిన్న పరిశ్రమల మంత్రి శ్రీ వి. వెంకటేశ్వరరావు 11 తేది వస్తారు. జి. వ. హాల్లో జరిగే పారిశ్రామిక వర్తకుల్తో పాల్గొని మర్నాడు ఉదయం వెళ్తారు.

గ్రామీణ నీటి సరఫరా మంత్రి శ్రీ పి. గోవర్ధనరెడ్డి 11 తేది రాత్రి వస్తారు, 12 ఉదయం జి. వ హాల్లో మంచినీటి పరిస్థితి, పథకాలు వగైరాల సమీక్ష. మధ్యాహ్నం ఒంగోలు వెళ్తారు.

బెంగుళూరు సూపర్ డీలక్స్

నెల్లూరునుంచి బెంగుళూరుకు సూపర్ డీలక్స్ బస్సువేశారు. దానికి మొన్న 4 తేదీన జాయింట్ కలెక్టర్ శ్రీ బి. పి పాండురంగం రిబ్బన్ కత్తిరించారు.

నెల్లూరు-బెంగుళూరు బస్సుల్లో యిది మూడవది. అన్నీ దాదాపు ప్రతిరోజూ కిటకిటలాడ్తుంటాయి!

త్వరలో నెల్లూరునుంచి హైదరాబాద్‌కు ఎక్స్‌ప్రెస్ బస్సువేస్తామని ఆర్. టి. సి. ఒంగోలు డివిజనల్ మేనేజరు శ్రీ ఆర్. రామారావు చెప్పారు. ఒకటేమి, రెండువేసినా రద్దీ మాత్రం తగ్గదండి!

ఆర్. టి. సి. బస్సుల్ని చూస్తుంటే

—కొనసాగింపు 7వ పేజీలో

'అన్నమో రామచంద్రా' అన్నది కాదు నేటి ఆవేదన

'నీళ్లో లక్ష్మణా' అన్నది ఈనాటి ఆక్రందన!

నెల్లూరు రైతాంగాన్ని ఈసంవత్సరం ప్రకృతి నమ్మించి మోసంచేసింది. అంటే నమ్మకద్రోహం చేసిందన్నమాట. ఏమంటారా? ఏరుముందా ఏకాశిముందా అంటే ఈఏడు ఏరేముందునచ్చింది. ఏటి తోటి జూలై 13 తేది మంచివర్షంకూడా కురిసింది. దీంతో రైతాంగం సంబరపడిపోయింది; ఈసంవత్సరం కాలం బాల అనుకూలంగావుందని భావించింది. ఏవరకు కొంపమునిగింది! అనాటినుండి ఈనాటివరకు ఏనుకులేదు: ఏటికి చుక్కనీరు లేదు. దుర్భిక్షమేకాదు. మంచినీళ్ళకు కూడా అలమటించిపోవలసిన దుస్థితి సంభవించింది.

జూలైలో వచ్చిన ఏటినీళ్ళకు, వర్షానికి డెల్టాలో కొందరు మొలగొలుకునార్లు పోశారు; ఫిల్టర్‌పాయింట్లు క్రిందకూడా పోశారు. ఆగస్టులో సాధారణ వర్షపాతం 75 మి. మీ. (షుమారు మూడుపదున్లు) అయితే ఈసంవత్సరం 23 మి. మీ. మాత్రమే కురిసింది. ఇది గవర్నమెంట్ లెక్క. కాని ఈపాటివర్షమైనా ఎక్కడ కురిసిందో ఏమోకాని, పైర్లు పంటలు వున్నచల్లెల్లో కురిసినట్లు కనపడదు. ఏమైతేనేమి ఆగస్టు, సెప్టెంబరులో ఈరోజు (10 తేది) వరకు వరపుకాసినందువల్ల పోసిన నార్లు ఎండిపోతున్నాయి. కొందరు పరిపుల్నితోలి మేపారు: మరికొన్ని వేతకు పనికిరావంతగా ముదిరిపోయాయి. ఏ నీటివసతిలేని కొందరు అసలు ఇప్పటివరకు నార్లు పోయనేలేదు. సాధారణంగా ఈపాటికి 2 లక్షలా 30 వేల ఎకరాల్లో, దాదాపు ముప్పాతిక వంతు మొలగొలుకు నాట్లు పూర్తి అవుతాయి, కాని ఈ సంవత్సరం 35 వేల ఎకరాలలో వేశారని లెక్క, కాని వేసినవన్నీ తెల్లగా ఎండిపోయాయి. ప్రచండంగా వీస్తున్న పడమరగాలి, నిప్పు లు చెరగే ఎండలే మొలగొలుకునాట్లు ఈ విధంగా ఎండిపోవడానికి కారణం. వాటిని ఈ 35 వేల ఎకరాల్లో ముప్పాతిక వంతైనా దున్ని మళ్లీ వేసుకోవలసిందే!

మొలగొలుకు నాట్లకు అదను పోలేదు; ఉత్తరకార్తెకూడా మంచి అదను. కాని ఇప్పటికి నార్లే పోసుకోనందువల్ల ఆ కార్తెలోకూడా నాట్ల వసక్తేలేదు, నార్లు పోసి ఎండిపోయినవారికి మళ్ళీ పోసుకోడానికి విత్తనాలులేవు. ఉత్తరకార్తెకూడా మరొక మూడురోజుల్లో ప్రవేశిస్తున్నది, అంటే ఈ సంవత్సరం మొలగొలుకు ఆశ లేదన్నమాటే. ఇక సాగైనా పాతికవంతే; అంటే ఈ సంవత్సరం డెల్టాలో సైతం దుర్భిక్షమేనన్నమాట!

> జిల్లాలో
> దుర్భరరూపంలో
> దుర్భిక్షం -
> నీటి కరువు!

పైన ఏక్కువుండదంకంటే ఆందోళన కల్గిస్తున్న విషయం డెల్టాలోకూడా మంచినీటికొరత తీవ్రరూపం దాల్చుకుండడం! చెక్కుగ్రామాల్లో బావులు ఎండిపోయాయి; చెరువులు నిల్చిపోయాయి: ఫిల్టర్‌పాయింట్లు వున్నచోట్ల మంచినీటికి ఆదేఆధారంగావున్నాయి ఫిల్టర్‌పాయింట్లు అన్నిగ్రామాలలో లేవు; ఉన్నా పొలాల్లో వుంటాయి; అంటే వూరికివాలాదూరంలో వుంటాయన్నమాట. ఫిల్టర్‌పాయింట్లు చాలవాటిలో నీళ్ళు తగ్గిపోయాయి; కొన్ని అసలు నిల్చిపోయాయి.

డెల్టాగ్రామాల్లోమంచినీటి కొరత ఎంత తీవ్రంగావుందో ఒక ఉదాహరణచెప్తే బాగా అవగాహనవుతుంది నెల్లూరుకు నాలుగు మైళ్ళదూరంలోవున్నగ్రామం. అమర్కు ఒకరోజు కొన్నిగంటలసేపు కరెంటులేదు; పొలాల్లోని ఫిల్టర్‌పాయింట్లు ఆడలేదు, దింతెడు నీళ్ళకుకూడా గతిలేకుండాపోయింది. ఒకమైలుదూరంలోవున్న చెరిపంపునర్దకు అడవుగ వారులు తీరి

—కొనసాగింపు 9 వ పేజీలో

మీ డబ్బుకు అధిక విలువను అందిస్తుంది

ఎంఎఫ్ 1035

డీలక్స్




గత రెండు దశాబ్దాలుగా ఎంఎఫ్ 1035 ట్రాక్టర్ ప్రతి వ్యవసాయ అవసరానికి తగు విధంగా, అన్నిరకాల పరికరాలతోను మరియు ఉపకరణాలతోను రైతులకు లాభటగా ప్రతిసాధనంగా నిలుస్తోంది.

ఈ ఎంఎఫ్ 1035 ట్రాక్టర్, ఆటోమేటిక్ డ్రాఫ్ట్ కంట్రోల్, పొజిషన్ కంట్రోల్ మరియు రెస్పాన్స్ కంట్రోల్‌వంటి నిరూపించబడిన హైడ్రాలిక్ బెయిట్ ట్రాన్స్‌ఫరెన్స్ సిద్ధాంతపు అద్వితీయ ప్రతిపదికతో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఫెర్గూసన్ సిస్టమ్ హైడ్రాలిక్స్‌ను పుణికి పుచ్చుకున్నది.

మేలురకం వ్యవసాయపు మార్గంలో మరో మైలురాయిగా, ఇప్పుడు టాఫె మీకు ఎం ఎఫ్ 1035 డీలక్స్‌ను అందజేస్తుంది.

ఎం ఎఫ్ 1035 డీలక్స్ ట్రాక్టర్ అనేక అదనపు వసతులను కలిగి వుండటంవల్ల మీకు అధిక వసతిని, సౌకర్యాన్ని మరియు నిర్దిష్ట పనితనాన్ని అందిస్తోంది. అంతేకాదు, దేశమంతటా రెండు వందలకుపైగా విస్తృతంగా వ్యాపించియున్న ఆఫ్టర్ సేల్స్ సర్వీసు కేంద్రాలద్వారా ఎం ఎఫ్ 1035 డీలక్స్ వచిన వ్యవసాయానికి ప్రతీకగా, మీ ధనానికి అధిక విలువను సమకూరుస్తూ మీకు అందగా నిలుస్తోంది.



MAC/T47A-TEL

MF Massey Ferguson

TAFE

ట్రాక్టర్స్ అండ్ ఫారమ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్ మద్రాసు

అంగీకారం పొందిన ప్రధాన వ్యాపారులు -

యం. జి. బ్రదర్స్ దర్గామిట్ట - నెల్లూరు-524003

ఫోన్: 4976, 3306 గ్రామ్స్: ఆటో సర్వీస్.

న్యూ ప్రెస్టీజ్ ప్రెషర్ కుక్కర్స్



SALES & SERVICE

బాబు ఎలక్ట్రానిక్స్

నెల్లూరు PHONE: 4212

ధాన్యం పర్మిట్లవల్ల ధర పెరిగిందట - మిల్లులు మూతపడ్డాయట

ఎందుకీ విషప్రచారం?

పర్మిట్లు ధారాళంగా ఇవ్వకుండేదనే అవంగ్పప రైతుల్లో కొంత వున్నదను కొండి: అక్కడికి పర్మిట్లవల్లనే ధర కొంతకు కొంత పెరిగింది. లేకుంటే రైతుకు రేటు స్థానికమిల్లర్లు కాసింవిస్తుండేవారు. అవగా పర్మిట్లు రాకపుండు. ధర ఎంత అయినా, ధాన్యం ఎవరు కొంటుండినారు? కొన్నా, అప్పుతప్ప, డబ్బు ఎవరిస్తుండి వారు? పర్మిట్లవల్ల రైతుకు కాస్త వెసలు బాటు కలిగేసరికి, దాన్నికొందరు ఓర్చుకో లేకున్నారు.

పర్మిట్లమీద ధాన్యం బయటకు పోయే సరికి, నెల్లూరులోని మిల్లులు మూతబడ్డాయట. అంతకుముందు పుట్టి రూ1150లు వున్నది, అప్పుడు రూ 1300 లకు పెరిగిపోయిందట. పర్మిట్లు పొందడం వరకేనట రైతు చేస్తున్నపని: వాటిని దళారులకు అప్పగించి దణ్ణం పెడుతున్నా రట. రైతునోట్లో దుమ్ముకొట్టడానికి ఎటు వంటి ప్రచారమో యాడండి!

ఎకరాకు రూ 1500 లు ఖర్చుపెట్టి పండించేరైతు, వ్యయప్రయాసలకు తగిన గిట్టుబాటుధర పొందకుండా, మిల్లర్ల దోపిడికి గురికావాలనా వీరి వుద్దేశ్యం? మొల

> ## రైతునోరు
> ## కొట్టడానికా?

గొలుకుకు ఏప్రిల్, మేనెల్లో రు1150 రేటువుండింది; అదేరేటుఎల్లకాలం వుండాలనా వీరి ఆశయం? రైతు తనంతట తాను ఇతరరాష్ట్రాలకుపోయి అమ్ముకో లేడు: ఎవరిసహాయమైనా కావాలి, స్థానిక రేటుకంటే పర్మిట్‌మీద ఎక్కువధరకే అమ్ముకొంటున్నాడు; తానో తనప్రతినిధో పోయి, అప్పగించి వస్తున్నారు. ఇందులో తప్పేముంది? దళారుల ప్రమేయం ఏముంది?

వినియోగదారుల మంచిచెడులకు కూడా ప్రాధాన్యత ఇవ్వవలసిందే; కాని వుత్పత్తిదారును దివాలాదీయావిగాదు! పర్మిట్లవల్ల ధాన్యమంతా జిల్లా దాటిపోతున్నదని గోలపెట్టి, పర్మిట్ల పద్ధతిని రద్దుచేయించి, రైతు స్థానికవ్యాపారులదయాదాక్షిణ్యాల మీద ఆధారపడే దుర్గతి కల్గించే దురద్దేశంలో, కుట్రతో ఇటువంటి ప్రచారం జరుగుతున్నదా అనిపిస్తుంది. ప్రభుత్వం గాని, జిల్లా అధికార్లుగాని ఇటువంటిప్రచారాలతో తప్పుత్రోవ పడగూడదని మా కోర్కె. పర్మిట్లు తీసుకోవడంలో, వినియోగించడంలో మోసకి దైనా వుంటే, దాన్ని తప్పక అరికట్టవచ్చు; కాని రైతును వద్దపరచడం మాత్రం తగదు.

నెల్లూరుముచ్చట్లు

(6 పేజీ తరువాయి)

మనదేశం గుర్తొస్తుంది. మనదేశంలో రోజురోజుకు పేదలు నిరుపేదలుగాను, భాగ్యవంతులు మహాభాగ్యవంతులుగా అవుతున్నట్లే, మన ఆర్. టి. సి లో కూడా పేదబస్సులు రోజురోజుకూ నిరుపేద బస్సులవుతున్నాయి; ధనికబస్సులు మహాధనికబస్సులవుతున్నాయి!

వెంకయ్యనాయుడుకి అస్వస్థత

ఉదయగిరి శాసనసభ్యుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు 9 తేది శాసనసభలో మాట్లాడుతుండగా, హఠాత్తుగా జబ్బుచేసిందట. వెంటనే నిజాం ఆర్థోపెడిక్ హాస్పిటల్లో ఇన్టెన్సివ్ కేర్ యూనిట్‌లో చేర్పించారు. ఇప్పుడు బాగా కోలుకున్నారట.

వెంకయ్యనాయుడికి త్వరలోసంపూర్ణారోగ్యం చేకూరాలని ఆశిస్తున్నాము.

లయన్స్ సన్మానాలు

ఏటా ఒక పాత్రికేయుణ్ణి సన్మానించే ఆనవాయితీప్రకారం నెల్లూరు లయన్స్ మొన్న 7 తేదీ టౌనుహాల్లో 'జర్నలిస్ట్‌సడే' ఉత్సవం జరిపి, సర్వజన ప్రియుడైన 'ఆంధ్రజ్యోతి' విలేకరి శ్రీ జి. వి రమణయ్యను సత్కరించింది. విజయవాడ 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' సబ్‌ఎడిటర్ శ్రీ ఎం. ఎస్. గౌరీపతిరావు, డి పి.ఆర్ ఓ. శ్రీ ఎం చంద్రశేఖరయ్య, 'విశాలాంధ్ర' శ్రీ కె. వి. రమణయ్య తదితరులు రమణయ్యను అభినందిస్తూ ప్రసంగించారు. లయన్స్ అధ్యక్షుడు శ్రీ వై. శ్రీనివాసరావు అధ్యక్షించిన ఆ సభలో 'రాజతరంగిణి' కర్త శ్రీ వ్యయంపాకుల వేంకటరమణ శర్మ, హిందీ ఉపాధ్యాయిని శ్రీమతి ఎం వి సుబ్బమ్మ, విశ్వభారతి హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. విశ్వేశ్వరయ్యకూడా సన్మానాలు స్వీకరించారు. లయన్స్ పక్షంగా జోన్‌ఛైర్మన్ శ్రీ టి. శివప్రసాదరావు మాట్లాడారు. లయన్ మహిళలు నిర్వహిస్తున్న కుట్టుపని కేంద్రానికి బాబు అండ్ బాబు ఏజెన్సీస్‌వారు ఒక కుట్టుమిషన్ బహూకరించారు.

మునిసిపల్ స్టే

బి. ఎ. ఎం. హైస్కూలు దగ్గర 20 సెంట్ల స్థలాన్ని ఒక ప్రైవేటు వర్తకునికి లీజుకివ్వాలని మునిసిపల్ కౌన్సిల్ ఇటీవల చేసిన తీర్మానానికి కలెక్టరు కుమారి కె. సుజాతారావు స్టే ఇచ్చింది. ఇది ప్రజలకు ఉపయోగపడే లీజుకాదు కొబట్టి, అంతిమ నిర్ణయంకోసం ప్రభుత్వానికి రాసిందట. ఛేర్మన్ వర్గీయులు ఈ స్టే తెచ్చారు.

ఈదగాలి హత్య
హైకోర్టు కొట్టేసింది!

ఈదగాలి హత్య కేసులో నెల్లూరు జిల్లా కోర్టు 7 గురికి విధించిన జీవిత ఖైదును హైకోర్టు రద్దు చేసింది. 1979 నవంబరు 10 తేది జరిగిన హత్యకిది. [illegible] ఎరదారెడ్డి [illegible] గ్రామంలో బస్సు దిగుతుండగా వేమారెడ్డి శ్యామసుందరరెడ్డి వర్గానికిచెందిన 13 మంది దొమ్మీగా వెళ్ళి, గొడ్డళ్ళు కత్తులు [illegible] చుట్టుముట్టి నరమకిరాతకంగా చంపారని జిల్లా కోర్టులో ప్రాసిక్యూషన్ వాదించింది. జిల్లాజడ్జి శ్రీ ఎ వంశీధరావు ఆవాదాన్ని నిర్ధారిస్తూ 7 మందికి జీవితఖైదు, ఇద్దరికి రెండేళ్ళ కారాగార శిక్ష విధిస్తూ, నలుగుర్ని నిర్దోషులుగా నిర్ణయించి 1980 ఆగస్టు 7 తేది తీర్పుచెప్పారు.

దీనిమీద శ్యామసుందరరెడ్డి వర్గం హైకోర్టుకు అప్పీలుచేసుకున్నది. దాన్ని హైకోర్టు జడ్జిని శ్రీ అమంచర్ల గంగాధరరావు, శ్రీ పున్నయ్య విచారించి ఈ హత్యలో ముద్దాయిలు నిర్దోషులని నిర్ణయిస్తూ క్రిందికోర్టు విధించిన జీవితఖైదును రద్దుచేశారు.


వివేక రాజీనామా?

నెల్లూరు భూమి అభివృద్ధి బ్యాంకి అధ్యక్షపదవికి శ్రీ అనం వివేకానంద రెడ్డి రాజీనామా ఇచ్చారని క్రిందటివారం వార్త. బ్యాంకిమీద అభియోగాలు; ఆర్థికయింల పై [illegible] [illegible].

ఇది వర్తమానంలో [illegible] కాబట్టే వేగంగా సందర్భాలన్నీ [illegible] మునుపటికంటూ [illegible]!

—8వ పేజీ

వేసినసీలు వేసినట్టే ఉంది -
లోపల నోట్లుమాత్రం మాయమయ్యాయి!



పోస్టల్‌శాఖలో మరీ ఇంతదగా, మోసము, దొంగతనమూనా?


సిక్కింరాజధాని గాంగ్‌టక్‌లో మినరల్ ఎక్స్‌ప్లొరేషన్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న నెల్లూరీయుడు శ్రీ కె. మాధవరావు నెల్లూరు దర్గామిట్టలో వున్న తన భార్య పద్మావతికి పదిహేనువందల రూపాయల(పదిహేను నూరురూపాయల నోట్లు)కవరులో పెట్టి ఇన్సూర్ చేసి పంపాడు. ఆగస్టు 31 తేది గాంగ్‌టక్ పోస్టు ముద్రగల ఆకవరు పెప్టెంబరు 6 తేది నెల్లూరుకు చేరింది. ఆరోజు ఎ కె. నగరు పోస్టుమాస్టరు ఆమెకు ఇంటిమేషన్ పంపగా, ఆమె పోస్టాఫీసుకుపోయి కవరు తీసుకొని పోస్టుమాస్టరు ముందే విప్పితే, అందులో రూ. 170లు (పదిహేడు పదిరూపాయల నోట్లు) వుండినవట. ఈ దగాను గూర్చి ఆమె అప్పుడే పోస్టల్ సూపరింటెండెంటుకు రిపోర్టు ఇచ్చింది పై బొమ్మలోని కవరు అదే!

"సీలు వేసినట్లే వున్నాయి, మరి పీకెట్లాతవ్వారు" అన్న రేలంగి ఆశ్చర్యార్థకంవలె, ఇన్సూర్డు కవరు సీళ్లు గీళ్లతో పకడ్బందీగానేవున్నా: మరి అందులోని నూరురూపాయలనోట్లు అంతర్ధానమై, పదిరూపాయల కాగితాలు ఎట్లా ప్రవేశించాయో? కవరును పరిశీలిస్తే ఎడమవైపు మడతను నున్నితంగా కత్తిరించి, నోటు మార్చివేసి, మళ్లీ సైజుగా కరిపించినట్లు కనబడుతుంది. కవరు మధ్యలో ఒక కుట్టువుంటుంది; దానిమీద సీలుకూడా వుంటుంది: పైన క్రిందకన పడేట్లు దారంవుంది, మధ్యలో దారం త్రెంపివేయబడివుంది. దారం త్రెంపివేయబడకుంటే నోట్లుబయటకుతీసేదానికివీలుండదు. 15నూరు రూపాయలనోట్ల బరువు: 17పదిరూపాయలకాగితాల బరువు ఒకటేనట; 25 గ్రాములు అంటే ఈసూక్ష్మం తెలిసిన పోస్టల్ వుద్యోగే ఈదొంగతనం చేసి వుండాలన్నమాట!

ఎంత బరితెగించిన వ్యవహారమో, ఎంత సాహసమో చూడండి!

> ## దైవ ప్రార్థన
> జిల్లాలో వానలు లేక, నీటి ఎద్దడితో తీవ్రదుర్భిక్షానికి గురైన పరిస్థితులో రైతుల దీనావస్థను గమనించి, ఇప్పటికైనా వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండేట్లు చేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.
>
> యడ్లపల్లి గోవిందుశెట్టి,
> ఎరువుల వ్యాపారం, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు.


NEW MECO-MIX



HANDSOME
HARDWORKING
- A PROMISE FOR LIFE.

ఉషశ్రీ?

ప్రతి మిక్సరుతో
రూ. 22/- విలువకలిగిన



స్టెయిన్‌లెస్ స్టీలు బాక్సు

-నెల్లూరు జిల్లా స్టాకిస్టులు-

సాయినాథ్
అండ్ కంపెని

ట్రంకురోడ్ - నెల్లూరు
ఫోన్: 5078

శుభాకాంక్షలు

నెల్లూరు జిల్లా బస్సు యజమానుల సంఘం, మాజీ అధ్యక్షులు
ధైర్యసాహసములతో అనేక సమస్యలు పరిష్కరించి
బస్సు యజమానులకు అండగానిల్చిన మిత్రులు

శ్రీ పి. సుబ్బారెడ్డిగారు

సింహపురి బస్ ఓనర్స్ అసోసియేషన్
Regd. No. 134/82 — నెల్లూరు.

వ్యవస్థాపక అధ్యక్షులుగా ఏర్పడిన సందర్భంలో
వారికి మా శుభాకాంక్షలు తెలుపుతూ,

వారు బస్సు యజమానులకు, ప్రజలకు యథోచితంగా
సేవచేయాలని ఆకాంక్షిస్తున్నాము.

-మిత్రులు, శ్రేయోభిలాషులు.

జిల్లాలో ఎనిమిది నెలల్లో నలభై హత్యలు జరిగాయి!

మన జిల్లాలో ఈ సంవత్సరారంభం నుంచి ఆగష్టు 31 తేదీవరకి మూడు మాసాల కాలంలో నలభై హత్యలు జరిగాయట. అంతేకాదు - ఈ ఎనిమిది నెలల్లో 9 దోపిడీలు, 747 దొంగతనాలు, 136 కొట్లాటలు, 14 మోసాలు, 5 ఎత్తుకుపోవడాలు, ఇంకా పెద్దగా మరికొన్ని ఘటనలతో కలిపి 1870 కేసులు పోలీసుస్టేషన్లలో నమోదైనాయట. వీటన్నింటిలో కలిపి 17 లక్షలా 81 వేలా 663 రూపాయలు హత్తుపోయిందట. ఈ వివరాలన్నీ ఎస్. పి. శ్రీ హనుమంతరెడ్డిగారు 7 తేది సాయంకాలం పత్రికల వారికి చెప్పారు.

ఐతే, దొంగతనాలు ఎంత ఎక్కువగా జరిగాయో, వాటి ఆచూకీకూడా అంతే అధికంగా లభ్యమైందని హనుమంతరెడ్డి గారు తెలియజేశారు. మొత్తంమీద 73 గాలం కేసులలో ఆచూకీ దొరికిందట; 12 లక్షలా 79 వేలా 611 రూపాయల సొత్తుకూడా దక్కిందట.

ఆగష్టు 30 తేది రాత్రి దర్గామిట్టలో శ్రీ మేడకూరు గోపాలకృష్ణారెడ్డి యింట్లో జరిగిన దొంగతనంలో దొంగతో పాటు,

ఎస్. పి. చెప్పిన వివరాలు

సొత్తుకూడా దొరికిందట. చిట్టగుంటకు చెందిన తమ్మిశెట్టి నాగేశ్వరరావును పట్టుకొని 13 వేల రూపాయల సొత్తును స్వాధీనం చేసుకున్నారు.

ఆగష్టు 31 తేది ఆర్. ఎల్. రెడ్డి గారింట్లో జరిగిన దొంగతనంకూడా బయట పడిందట. మల్లిరాజు అనే పోరప్రముఖుడ్ని 9 వేల రూపాయలు ఖరీదుచేసే నగలతో సహా సెంట్రల్ క్రైమ్ స్టేషన్ అరెస్టు చేసింది.

ఈ వివరాలన్నీ శ్రీ హనుమంతరెడ్డి యిచ్చి, నెల్లూరు, గూడూరు, కావలి టౌన్లలో ఎవరైనా యింటికి తాళంవేసి పూర్తి వదిలిపోతున్నప్పుడు ఆయా గ్రామాల పోలీసుకు తెలియపరచవలసిందిగా కోరారు.

ఈ చిన్నచిన్న దొంగతనాలు వగైరా నేరాల ఆచూకీ తేల్చడంతో పోలీసుశాఖ చురుకుగా వ్యవహరించిందికానీ, జిల్లాలో భీతావహం సృష్టించిన గోనుపల్లి, ఆముదూరు వగైరా దోపిడీల్లోమాత్రం యింత దాకా ఎవర్నీ అరెస్టుచేయలేదు. వాటికి సంబంధించిన కొన్ని ఆధారాలు దొరికాయని, త్వరలో ఆచూకీ తేలవచ్చునని హనుమంతరెడ్డి చెప్పారు. అవి తేలిస్తేనే జిల్లాలో పోలీసుకు ప్రతిష్ట!

వంటున్నారు.

○ ○ ○

8 తేది తెల్లవారు దర్గామిట్టలో చెరుచ గట్టునవున్న అయిదుకోళ్ళఫారాలు పరశురామ ప్రీతి అయ్యాయి. నారాయణరావు అనే పోస్టల్‌శాఖ రిటైర్డ్ ఉద్యోగివట ఆ కోళ్ళఫారాలు. ఆ బాపు రెండు వేలకోళ్ళు అన్నీ హరీమన్నాయి పాపం. నష్టం 75 వేలదాకా వుంటుందట. షైరింజన్లు సమయానికి వెళ్ళడంవల్ల మంటలు యింకా వ్యాపించకుండా అరికట్టగల్గారు.

ఘరానా మోసం

సంగం గ్రామానికి చెందిన నాగేశ్వరరావు అనే హరిజనుడు గిరిజన సంక్షేమ శాఖకు చక్కని టుచ్చుటోపీవేసి, మూడు వేల రూపాయల పుస్తకాలు తస్కరించుకుపోయాడట. ఈ ఘనుడు 4 తేది గిరిజన సంక్షేమ కార్యాలయానికి వెళ్ళి, తాను ఆత్మకూరు గిరిజన హాస్టల్ వార్డెన్‌నని చెప్పుకొని, హాస్టల్ విద్యార్థులకు 5 వేల రూపాయల విలువచేసే పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు వగైరాలు మంజూరు చేయించుకున్నాడట. అందులో మూడు వేల రూపాయల పుస్తకాలు మాత్రం అప్పుడు తీసుకొని, మిగతా పుస్తకాలను మరొక పదిరోజుల్లో వస్తానన్నాడట. గిరిజన సంక్షేమశాఖీయులు కళ్ళుమూసుకుని మూడువేలరూపాయలపుస్తకాలు ఆప్పుల్లో పెట్టిచ్చారట.

తర్వాత కొన్నాళ్ళకు అసలు వార్డెను వచ్చాడట- పుస్తకాలు కావాలంటూ! అప్పుడు బయటపడింది అయ్యగారి ఘరానామోసం. ఐతే గిరిజనశాఖీయులు దీనిగురించి ఎవరికీ ఫిర్యాదు చేయకుండా దొంగకు తెలుకట్టినట్టుండిపోయారట.

అంతటితో ఆ ఘరానా మోసగాడు ఊరుకుండిపోయుంటే ఈ ఉదంతం బయటపడేవుండదు కానీ ఆశకు అంతం లేదుకదా! అందువేత ఆతనుమళ్ళీ మొన్న 2 తేది గిరిజన సంక్షేమ కార్యాలయానికి వెళ్ళి, తక్కిన రెండువేలరూపాయల పుస్తకాలు యివ్వమని అడిగాడట. అప్పుడు ఆ ఆఫీసు వుద్యోగులు, అతన్ని మర్యాదగా కూర్చోబెట్టి, గుట్టు చప్పుడు కాకుండావెళ్ళి పోలీసుకు ఫిర్యాదుచేశాడట. అంతటితో అబ్బయ్య అసలురంగు బయటపడింది. నెల్లూరు ట్రంకురోడ్డులోని ఒకటి రెండు పుస్తకాలంగళ్ళలో ఆ పుస్తకాలు అప్పటంగా దొరికిపోయాయట.

అయ్యో! ఇది బయటపడిన మోసం. బయటపడనివి, గుట్టుగా జరిగిపోతున్నవి యింకెన్నివున్నాయో గిరిజన శాఖలో- ముఖ్యంగా పుస్తకాల పంపిణీలో!

కలవకూరు

ఈబిన్ను శ్రీ కలవకూరు ప్రభాకరరెడ్డిని దీనికి సంబంధించి అరెస్టులుకూడా జరిగాయి. గ్రామస్థులకు 9 తేది కోర్టు బెయిల్ యిచ్చింది.

కొత్త షోరూం

ఈనెల కట్టుమిషన్లకు నెల్లూరులో ఒక కొత్త షోరూం వెలసివున్నది. రాధా థియేటరు ఎదురుగా బాలు అండ్ బాలుఏజన్సీస్ అనే సంస్థ ఒకటిపలప్రారంభమైంది.జెరాక్స్ బాబుగా పరిచితుడైన శ్రీ డి. సి. హరిబాబు, జగమెరిగిన వ్యాపారసంస్థ, హిందూ వాథన్ అండ్ కో యజమాని శ్రీ సత్తి రవీంద్రబాబు దీంట్లో భాగస్తులు వీరికి వ్యాపారవిజయం కలగాలని మాఆకాంక్ష.

మరణాలు

దాదాపు మున్నదేళ్ళక్రితం వి. ఆర్. కాలేజిలో జువాలజీ శాఖాధిపతిగా వుండిన ప్రొఫెసర్ పార్వతీశ్వరరావు(55)4 తేది అనంతపురంలో గుండెపోటుతో మరణించారు. అనంతపురం శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయంలో జువాలజీ శాఖాధిపతిగా వుండేవారాయన. అంతకుముందు దాదాపు పాతికేళ్ళు తిరుపతి యస్. వి. యూనివర్సిటీలో పనిచేశారు. క్రమశిక్షణకు, నిబద్ధవర్తనకు మారుపేరు ఆయన.

○ ○ ○

కావలి తాలూకా బోగోలు గ్రామసంతయితీసర్పంచ్ కేరోలు రవీంద్రబాబు (35) 4 తేది రాత్రి గుండెపోటువచ్చి మరణించారు. రవీంద్రబాబు ప్రజాసేవాసక్తి గల్గినవారు, ఉత్సాహి. పాపం, అకాల మరణం పాలయ్యారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వున్నారు

కరెంటు కౌంటర్

బాలాజీనగర్, ఎ సి నగర్, సరస్వతి నగర్, లక్ష్మీనగర్ వగైరా ప్రాంతాలకు బాలాజీనగర్‌లో ఒక కరెంటు బిల్లుల కౌంటర్ ప్రారంభించారు.

నెల్లూరు బజారు

మొలగొలుకు 9674, 72	పుట్టి 1కి	1400-00
ఐ. ఆర్. 20	..	1250-00
2508	..	1150-00

(7 పేజీ కొరవ)

మైలవరం నీళ్ళు

మైలవరం రిజర్వాయరు నుంచి 500 క్యూసెక్కుల నీళ్ళు వదిలిపెట్టారట. దండగ; అని నెల్లూరువాసుల రావు.

పాతసంగతే

పదేళ్ల నాటిసంగతి; కొత్తదిగా మొన్న విధానపరిషత్తులో ప్రస్తావన వచ్చింది. పెదపు కేసు నమ్మించగా శ్రీ తుంగా రాజగోపాలరెడ్డి పంచాయితీసమితి ధులను దుర్వినియోగం చేశాడన్నది యథార్థమేనా అని పి. పి. ఐ. సభ్యులు శ్రీ వెంకటనరసయ్య ఒక ప్రశ్న వేశారు. దానికి పంచాయతీ రాజ్ మంత్రి శ్రీ రామభూపాల్ రెడ్డి సుదీర్ఘమైన లిఖితపూర్వకం ఇచ్చారు.

64 వేలు గుటకాయస్వాహా అయిందని, అతనిమీద కోర్టులో కేసుపెడితే త్రోసివేశారని, అప్పీలు చేయడానికి అవకాశంలేదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభిప్రాయంవెలిబుచ్చాడని అయితే ఆధారాలు దొరికినంతవరకు రూ. 10,900 లకు అతనిమీద సర్చార్జి వేయబడిందని మంత్రి సమాధానం.

దీనిపై వి జె. పి. సభ్యుడు శ్రీ రామారావు ప్రభృతులు ప్రశ్నల పరంపర కురిపించారు. మంత్రి చదివిన జవాబులో 64 వేలు మిస్‌యూజ్ (misuse) అయినట్లువుంది. అంటే సక్రమంగా వినియోగించలేదని అర్థం. మిస్‌యూజా (misuse) లేక మిస్‌అప్రోప్రియేషనా (misappropriation) అని రామారావు అడిగాడు. అంటే సరిగా వుపయోగించలేదా, లేక దుర్వినియోగం చేశాడా అని అడిగాడు. తనకు వచ్చిన రిపోర్టులో misuse అనివుందని మంత్రి సమాధానం చెప్పారు. ఉద్దేశ్యపూర్వకంగానే ఆ విధంగా కేసు పెట్టివుంటారని, అందువల్లనే త్రోసివేయబడివుంటుంది, దీన్ని గూర్చి తిరుగా సమగ్రంగా విచారణ జరిపించి, చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. తప్పక పునర్ విచారణ జరిపించగలనని మంత్రి హామీ యిచ్చారు. కౌన్సిల్‌లో ఈ విషయం ప్రస్తావనకు రావడం నెల్లూరు సభ్యుల్ని ఆశ్చర్యపరచింది!

నిరసన సభ

బీహార్ ప్రెస్‌బిల్లుకు నిరసన తెలియచేస్తూ పాత్రికేయులు 12 తేదిన పురమందిరం పఠనాలయంలో ఒక సదస్సు ఏర్పాటుచేస్తున్నారు. వివిధ వర్గాలకు, వివిధ ఆలోచనా విధానాలకు చెందిన చాలామంది ఈ సదస్సులో పాల్గొంటున్నారు.

ఇంజినీర్స్ డే

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ ఆధ్వర్యాన 15 తేది జి.వ.హాల్లో ఇంజనీర్స్‌డే మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి, జరుగుతుంది. శ్రీ కె.ఎల్. రావు పాల్గొంటారు. జిల్లాకు సంబంధించిన సమస్యలను కూడా ఈ సభలో చర్చిస్తారని, అందర్నీ ఆహ్వానిస్తున్నారు సంయుక్త కార్యదర్శి శ్రీ బి. మల్లికార్జున.

ప్రేయసి హత్య - ప్రియుడి అరెస్టు!

ఆత్మకూరుబస్టాండు సమీపాన బర్మాషెల్ గుంట ప్రాంతంలో నివసిస్తున్న సైదాబీ అనే 30 పేళ్ల ముస్లిం యువతిని ఆమెప్రియుడు చేటిశెట్టి వెంకటసుబ్బరాయుడు (35) 5 తేది రాత్రి దారుణంగా హత్యచేశాడు.

సుబ్బరాయుడు పి టి ఓ. ఆఫీసులో అటెండరట భార్యా పిల్లకాయలున్నవాడే! అతనికి సైదాబీతో చాలాకాలంగా అక్రమ సంబంధముట. ఐతే ఇటీవల ఎందువల్లనో అతనికి ఆమె పాతివ్రత్యంమీద యింతక సందేహం పొడసూపినట్లున్నది మరి ఆ రాత్రి ఏమిఘర్షణ జరిగిందోగానీ, అతను ఆమె ఒంటిమీద కిరసనాయిలు పోసి నిప్పంటించాడట. బహుశా సీతమ్మకు శ్రీరాములవారు పెట్టిన అగ్నిపరీక్షలాంటిది తన ప్రేయసికి పెట్టదలచాడో ఏమోతెలియదుగానీ, సైదాబీమాత్రం ఆ మంటకు మాడి మసైపోయింది.

తర్వాత సుబ్బరాయుడు పోలీసుల కనుగప్పి, కడప వగైరా ప్రాంతాల్లో తప్పించుకతిరుగుతుంటే, సెంట్రల్‌క్రైమ్ స్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టరు శ్రీ పి సత్యనారాయణ అతన్ని 10 తేది అరెస్టు చేశారు.

అగ్నిప్రమాదం- బాలిక మరణం

కోవూరు తాలూకా పెనుబల్లిలో 7 తేది పెద్ద అగ్నిప్రమాదం పాపం. సాధుశేషమ్మ అనే ఒక ఆరేళ్ళ పసిపిల్ల ఆ పెనుమంటల్లో చిక్కుకొని మాడి మసి బొగ్గులా ప్రాణం వదిలింది ఏ వలచిత్రల్లో హాయ్యి ఆర్పలేదట. ఐతే, అగ్నికి వాయువులోడై, ఐదుపూరిళ్ళను ఆహుతి తీసుకొన్నది. అందరూ పేదలు. నష్టం ఎనిమిదివేల రూపాయలదాకా వుండవచ్చు

బస్సు సిబ్బంది దౌర్జన్యం గ్రామస్థుల ప్రతీకారం!

నెల్లూరు-కొత్తపాలెం బస్సును ఆములూరు గ్రామస్థులు 4 తేది సాయంత్రం ధ్వంసంచేశారట; దాదాపు 60 వేల రూపాయల నష్టం.

4 తేది ఉదయం, బస్సు నెల్లూరుకు వస్తూ దారిలో చెడిపోయిందట. ఆములూరు ప్రయాణీకులు కొందరు టిక్కెట్ డబ్బులు వాపసు యివ్వమన్నారట. దానికి బస్సుకండక్టరు నిరాకరించినట్లున్నాడు. అక్కడ ప్రయాణీకులకు, సిబ్బందికి కొంత ఘర్షణ జరిగిందట. అప్పటికి ఎట్లనో సర్దుకొని వెళ్ళిపోయారు.

ఐతే, బస్సు సిబ్బంది అంతటితో ఆగకుండా, ఆములూరు గ్రామస్తులు కొంతమంది తిరుపతికి పోవడానికి ఆర్ టి సి. బస్టాండులోవుంటే, వారిమీద దాడిచేసి కొట్టారట. దానితో వారు ఆగ్రహించి, తిరిగి ఊర్లోకివెళ్ళి, బస్సుగ్రామంలోకి రాగానే యారెండుమంది పట్టి మట్టి గడ్డపారలతో, కొడవళ్ళతో బస్సును ధ్వంసంచేశారట; సీట్లు, టైర్లు కోసేశారట; అద్దాలు పగులకొట్టారట.

రాశి సిమెంటు

నాణ్యతకు - తూకానికి మన్నికకు నమ్మకమైనది

ఇప్పుడు భవన నిర్మాణానికి

విరివిగా వాడబడుచున్నది.

ఆథరైజ్డు స్టాకిస్టు :

దేవరాయ ఏజెన్సీస్

16/1018, పొగతోట (కె.వి.ఆర్. పెట్రోలు బంకు దగ్గర)

నెల్లూరు - 524 001 ఫోన్: 4343

I. R. 20

వరి విత్తనం మా వద్ద ఉన్నవి.

కావలసినవారు సంప్రదించండి.

కోడూరు చంద్రశేఖరరెడ్డి

అవికేపల్లి పోస్టు

నెల్లూరు తాలూకా.

ఐ. ఆర్. 20

స్వచ్ఛమైన

ఐ. ఆర్. 20 విత్తనం

కావలసినవారు

—దొరుకు స్థలం—

మనిమాల రాధాకృష్ణారెడ్డి

పెదూరు

తిరుపేథుల చినసుబ్బయ్య

(మే. గో. రె. ఇంటి ప్రక్కన)

దర్గామిట్ట - నెల్లూరు.

దేవిరెడ్డి రామచంద్రారెడ్డి

సోమశేఖరపురం - నెల్లూరు.

డి. ఉమామహేశ్వరరావు

బుచ్చిరెడ్డిపాలెం.

ఇక ఈ సంవత్సరం మొలగొలుకు ఆశ లేనట్టే!

వర్షాలు: ఆఖరుకు గోషా ముస్లిం స్త్రీలు కూడా నవ్వారు దయనీయమైన ఆ దృశ్యం చూసిన ఈ విలేఖరికి. జిల్లాలో కూడా మంచినీటికి ఇటువంటి దుర్భరపరిస్థితి ఏర్పడిందా అనిపించింది

జిల్లా స్థితే ఈ విధంగావుంటే, ఇక మెట్టతాలూకాల పరిస్థితి ఏవిధంగా వుంటుందో వూహించుకోవచ్చు: చావుల క్రిందమామూలుగా ఒకటిన్నర లక్షల ఎకరాలు సాగుకావలసివుంటే 49 వేల ఎకరాలు మాత్రమే సాగైంది. చివరకు వచ్చేవరకు చావుల్లో నీరు అడుగంటిన కారణంగా, వేసినపైర్లుకూడా పూర్తిపంట రాలేక తాలకర్లుకూడా లేనికారణంగా వ్యవసాయ కార్యకలాపాలే స్తంభించి పోయాయి. వేరుసెనగవంటి వాణిజ్యపంట పూజ్యమైపోయింది నిమ్మచెట్లు ఎండి పోతున్నాయి. చెరకుకూడా ఎండువా మాడిపోతున్నది.

ఇక మెట్టకాలూకాలన్నిటిలో మంచి నీటి సమస్యది మరీగడ్డుగా తయారైంది. చావుల్లో ఎక్కడామక్కనీరులేదు అన్నమో రామచంద్రా అనే ఆవేదనలకంటే, నీళ్లో లక్ష్మణా అనే ఆర్తనాదాలు ప్రతిధ్వనిస్తున్నాయి. పశువులకు నీళ్లేకాదు, గడ్డికూడా లేకపోవడం రైతాంగాన్ని కృంగదీస్తున్నది.

మనందన్నమైందిగా భాగ్యభాగ్యాలతో తులతూగేదిగా ఇతర జిల్లాలవారు భ్రమపడే నెల్లూరుజిల్లా పరిస్థితి ఈనాడు ఇది. ఏ రాయలసీమజిల్లాకంటే తీసిపోనిదుస్థితి. జిల్లాను ఈ విపత్తునుంచి కాపాడడానికి ప్రభుత్వం సహాయకచర్యలతో ముందుకు రావాలి. లేకుంటే పరిస్థితి మరీమరీ క్లిష్టమైపోతుంది. కలెక్టరు కుమారి సుజాతారావు జిల్లా దుర్భిక్ష పరిస్థితులను వున్న దున్నట్లు ప్రభుత్వానికి నివేదించినట్లు తెలుస్తున్నది. అన్నిటికంటేముందు మంచినీటి సమస్యకు ప్రాధాన్యత నివ్వవలసి వుందని, ఆగస్టులో మంజూరుచేసిన 15 లక్షల రూపాయలుకాక, మరో 50 లక్షలు వెంటనే విడుదల చేయవలసిందిగా ఆమె ప్రభుత్వాన్ని కోరినట్లుకూడా తెలుస్తున్నది.

మెట్టతాలూకాల్లో ఇప్పటికే వ్యవసాయ కూలీలకు పనులులేక పస్తులుంటున్నారు. జిల్లాలో ఎడగారువల్ల ఇప్పటివరకు పను

జిల్లాలో దుర్భిక్షం

(6వ పేజీ కొరవ)

లున్నాయి; ఇకముందుదే సమస్య. వ్యవసాయ కూలీలకు పనులు కల్పించకపోతే ఆకలిచావులు సంభవించే అవకాశం... ఆందోళనకలుగుతుంది. గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరంగా ప్రారంభించడం అవసరం. రాయలసీమ క్షామ పరిస్థితులనుగూర్చి కేంద్ర హోంమంత్రి పెండేకంటి వెంకటసుబ్బయ్య రెవిన్యూ మంత్రి జనార్ధనరెడ్డితో చర్చలు జరిపి, సహాయక చర్యలకు పూనుకోవలసిందిగా కోరాడట. నెల్లూరుజిల్లా దుర్భిక్ష పరిస్థితులను గూర్చి, సహాయక చర్యలనుగూర్చి జనార్ధనరెడ్డి ఎవరితో చర్చించవలెనో చర్చించి, జిల్లాకు పూర్తి సహాయం అందేట్లుచూడవలసిందిగా కోరుతున్నాము.

స్పీకర్ ఎన్నిక

(మొదటిపేజీ కొరవ)

న్నాడు. ఈనెల 8 తేదితో ముగుస్తున్న సుదీర్ఘమైన బడ్జెట్ సమావేశాలను కూడా ఆయన ఒంటి చేతిమీదుగా నడిపించాడు. అందువల్లనే ఆయన కోర్కెకు బలం చేకూరింది.

చివరకు ఢిల్లీనుంచి ప్రధానమంత్రి రాజకీయ వ్యవహారాల కార్యదర్శి పోతేదార్ నుంచి ఫోన్ రావడంతో ఆయురవ తేదీ సాయంకాలానికే అభ్యర్థి నిర్ణయం జరిగిపోయింది. ఈశ్వరరెడ్డి అభ్యర్థిగా నిర్ణయమయ్యాడు. ఉపముఖ్యమంత్రి, జగన్నాథరావు, ఆర్థికమంత్రి కోన ప్రభాకరరావుతోసహా అందరూ ఈశ్వరరెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. 5 తేదీ రాత్రి సుమారు 11 గంటలకు వెంకట్రామ్ ఈశ్వరరెడ్డికి ఫోన్ చేసి మరురోజు నామినేషన్ వేయవలసిందిగాసూచించారు.

అంతటితో కథ అయిపోలేదు. మరునటిరోజు ఉదయం, అంటే సోమవారం కూడా సస్పెన్సు కొనసాగింది. శ్రీనివాసులు రెడ్డి నామినేషన్ వేయడం ఖాయమే నన్నారు. అసలు పార్టీ సమావేశం పిలవకుండా స్పీకరుఎన్నికను, అభ్యర్థిని ఎవరు ప్రకటించమన్నారని కొందరు శాసనసభ్యులు ఆగ్రహంగా ప్రశ్నించారు. శివలాల్ మృతికి శ్రద్ధాంజలి ఘటిస్తూ అసెంబ్లీ పదిగంటలకు వాయిదాపడింది. మరొకవంక స్పీకరు ఎన్నిక రాజకీయాలు సాగుతూనేవున్నాయి.

శ్రీనివాసులురెడ్డిని నేనంటే నేనని పలువురు ప్రక్కకు తీసుకువెళ్ళటం, మంతనాలుజరపడం కనిపించింది. అసెంబ్లీ వాయిదాపడగానే విద్యామంత్రి కేశవరావు కొంతసేపు శ్రీనివాసులురెడ్డితో ముచ్చటించారు. అతర్వాత అసెంబ్లీ కార్యదర్శి ఇ సదాశివరెడ్డితో కొంతసేపు కోన ప్రభాకరరావు మంతనాలు జరిపాడు.

ఈలోగా మాదాల జానకిరాం, జి సుందరరామయ్య, యానాదిరెడ్డి ప్రభృతులు శ్రీనివాసులరెడ్డినామినేషన్ వేస్తాడని సెక్రటరీ గదిలో నిరీక్షిస్తూ కూర్చున్నారు. వెనుకగదిలో ఆయన ప్రభాకరరావుతో చర్చలు జరుపుతున్నాడు. ఈలోగా యానాదిరెడ్డి వచ్చి జానకిరాంను కాఫీకి రమ్మన్నాడు. ఆయన రానని మొరాయించాడు. రమ్మని యానాదిరెడ్డి. రానని జానకిరాం– కొంతసేపు తమాషాగా సంవాదం నడిచింది. వీరి వంతాలలోని రాజకీయం ఏమిటో తెలియక సుందరరామయ్య చూస్తూకూర్చున్నాడు ఇంతలో శ్రీనివాసులురెడ్డి గదినుంచి బయటకు వచ్చాడు. అప్పటికే చూచాయగా తెలిసిపోయింది- శ్రీనివాసులురెడ్డి నామినేషన్ వేసేనిర్ణయం విరమించుకున్నాడని, నమ్ముకున్నవాళ్లే వెనకడుగువేసినపుడు పోటీ వేయడంవల్ల లాభమేమిటని ఆయన సన్నిహితులు వ్యాఖ్యానించారు. శ్రీనివాసులురెడ్డి వెనకడుగువేయడం మాదాల జానకిరాంకు తీవ్ర అసంతృప్తి కలిగించింది. అంతకుముందు ఆయన అధిష్ఠానవర్గం అభ్యర్థి ఈశ్వరరెడ్డి అయితే వెంకట్రామ్ అభ్యర్థి శ్రీనివాసులురెడ్డి అని చమత్కారం చేస్తూవచ్చారు మొత్తంమీద పోటీలేక పోవడంవల్ల తీవ్రఆశాభంగానికి గురయిన వారిలో జానకిరాం ఒకరు.

ఆతర్వాత కైకలూరు శాసనసభ్యుడు కె రామిరాజు, డి సురేంద్రరావు కలిసి శ్రీనివాసులురెడ్డిని ముఖ్యమంత్రి వద్దకు తీసుకువెళ్లారు ఆయన అప్పుడు శాసనమండలిలోని తమ కార్యాలయంలో వున్నారు. అక్కడ కొంతసేపు మంతనాలు సాగాయి. రానున్న మంత్రివర్గ విస్తరణలో పదవి ఖాయమని వెంకట్రామ్ ఆయనకు హామీయిచ్చినట్లు తెలిసింది. హామీసంగతి ఎలావున్నా, పార్టీలో తన కారణంగా చీలికరావడం ఇష్టంలేకపోటీ ప్రతిపాదనను శ్రీనివాసులురెడ్డి విరమించుకున్నాడని, ఆయన సన్నిహితుల్లో ఒకరు చెప్పారు. యం. వెంకయ్యనాయుడుతో సహా పలువురు ప్రతిపక్షనాయకులుకూడా శ్రీనివాసులురెడ్డినిపోటీచేయరాదని స్నేహపూర్వకంగా సలహాయిచ్చినట్లు తెలిసింది. మంత్రివర్గ విస్తరణ అంటూ జరిగితే శ్రీనివాసులురెడ్డిపేరు మొదటవుంటుందని ముఖ్యమంత్రిసన్నిహితులొకరు చెప్పారు. అది ఎలావున్నా, నెల్లూరు జిల్లా రాజకీయాలలో జనార్ధనరెడ్డి ప్రత్యర్థివర్గం మరొకసారి తీవ్ర ఆశాభంగానికిగురైంది. పరిస్థితులు అనుకూలంగావున్నాయా లేదా అని చూచుకోకుండా ముందుకు వెళ్ళడమే ఇందుకు కారణం ఈశ్వరరెడ్డికి అనుకూలంగా మొత్తం 17 నామినేషన్లు రావడం గమనార్హం అన్ని రాజకీయ పార్టీలు, వర్గాలు, గ్రూపులకు చెందిన నాయకులు ఆయన పేరును ప్రతిపాదిస్తూ నామినేషన్లు వేశారు.

జనవాణి

(2వ పేజీ కొరవ)

శ్రీనాథ కవితా వైజయంతి రావాలి!

నెల్లూరు వర్ధమానసమాజాధ్వర్యంలో ఏటేటా జరుగుతున్న కవిత్రయ జయంతులలో ఎందరెందరో మహాపండితులు చేసిన ఉపన్యాసాలను సేకరించి, 'కవిత్రయ కవితావైజయంతి' పేర ఒక దశాబ్దం క్రితం చక్కని విమర్శకగ్రంథం వెలువరించారు. అందులో 1915 నుంచి 1970 దాకా దాదాపు 150 మంది ఉద్దండ కవిపండితుల మహాభారతంమీద చేసిన సమీక్షలున్నాయి కవిత్రయంమీద అదొక ప్రామాణిక గ్రంథంగా వుంది.

అట్లాగే వర్ధమానసమాజ యాజమాన్యాన పదిహేనుసంవత్సరాలుగా శ్రీ వై. బి. రెడ్డిగారు నిర్వహిస్తున్న శ్రీనాథ జయంతుల్లో సమ్మానితులైన మహాపండితుల ఉపన్యాసాలనుకూడా సేకరించి ప్రచురిస్తే బాగుంటుంది. వై. బి. రెడ్డిగారికి తిక్కన శ్రీనాథులమీద వున్న అపారమైన అభిమానానికి ఆయన వెలువరించిన 'హరిహరనాథ తత్వము', 'ఈశ్వరార్చన కళాశీలుడు' వంటి గ్రంథాలే తార్కాణం. రెడ్డిగారే శ్రీనాథజయంతి ఉపన్యాసాలను 'శ్రీనాథకవితావైజయంతి' అనేపేరుతో ప్రచురిస్తే, సారస్వత లోకానికి ఎంతో మేలుచేసి, చిరస్మరణీయులు కాగలరు.

కొమాండూరు రామానుజాచార్యులు
కందుకూరు

కోటపల్లి గూడూరులో జూనియర్ కాలేజి కావాలి!

జిల్లాలో చాలాచోట్ల జూనియర్ కాలేజిలు వెలుస్తున్నాయి కాని, ఎంతో కాలం క్రిందటే సమితి కేంద్రంగా వుండిన కోటపల్లిగూడూరు ఆ అదృష్టానికి నోచుకోలేకపోయింది. కోటపల్లిగూడూరు ఎన్నో గ్రామాలకు కూడలి. అటు ముత్తుకూరు, ఇటు పేదూరు పిర్యాలకు అనువైనది గ్రామం. దీనికి చుట్టుప్రక్కలుగా ముత్తుకూరు, బ్రహ్మదేవం, వరిగొండ, ఈదూరు హైస్కూళ్ళున్నాయి. గ్రామంలోనే ఒక హైస్కూలు బిసిహాస్టల్ ఎక్స్చేంజి, వక్కటి ఇన్ని సౌకర్యం వున్నాయి. జిల్లా గ్రామాలు కంటే విద్యాసంతుల సంఖ్య ఎక్కువ. ఇన్నివున్న కోటపల్లిగూడూరు జూనియర్‌కాలేజి స్థాపనకు అనువైన గ్రామం అదీగాక పాతసమితి ఆఫీసు భవనాలు నిరుపయోగంగా పడివున్నాయి. వాటిని కాలేజికి వాడుకోవచ్చు ఇన్ని సౌకర్యాల దృష్ట్యా. దాతలు, నాయకులు కృషిచేసి ఈ ప్రాంతం విద్యార్థులకు శాశ్వత ఉపకారం చేసిపెట్టాలని కోరుతున్నాను, అది జరిగితే, నెల్లూరుకు రానవసరంలేక అర్ధంతరంగా చదువుమానిన ఎందరో విద్యార్థులకు విద్యాభిక్ష పెట్టిన వారౌతారు.

ఒక్క విషయం- సంపద పాత్రోచిత దానగుణం కలిగిన సహృదయ సంపన్నులు మాగుంట కుటుంబీకులు ఈ ప్రాంతం వారే. వారి కుటుంబానికి శాశ్వతకీర్తి నార్జించిపెట్టగల కార్యం ఇది వారు పూనుకుంటే ఇదెంతపని?

ఇస్కపల్లె — ఒక విద్యార్థి

కోవూరు డి॥ ము॥ కోర్టులో
O. S. No. 603 of 1981

కోవూరు నారాయణరావు —వాది
Vs.
వన్నపరెడ్డి రాఘవరెడ్డి వగైరా —ప్రతివాదులు

To,
3. శ్రీ వన్నపరెడ్డి చంద్రశేఖరరెడ్డి ఇంజనీర్ బిలాయి స్టీల్‌ఫ్యాక్టరి బిలాయి మధ్యప్రదేశ్
4. శ్రీ వన్నపరెడ్డి మోహనరామిరెడ్డి శాక్షరు వరికొండ నెల్లూరుజిల్లా

వాది మీపైన దావావేసివున్నందున మీరు 20-9-82 తేది వుదయం 10 గంటలకు పై కోర్టువారి ఎదుట హాజరై మీకుగల అక్షేపణలు తెల్పుకొననియెడల మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

—S L V రమణారెడ్డి
వాది అడ్వకేటు

ప్రకటన

నెల్లూరు బిట్ II గ్రామం S No. 842, 849లో య. 0-33ట్ల భూమిని 1-1-69 తేది ఎనిపలూరు గ్రామం పి. స ప్రహ్లాదురెడ్డివల్ల కొండేటి సుబ్బారెడ్డి కొనుగోలుచేసినారు. సదరు సుబ్బారెడ్డి 7-5-69 తేదిన సదరు భూమిని ముక్కు నాగయ్యకు విక్రయించినారు సదరు ముక్కు నాగయ్యవల్ల 12-7-82 తేది ని.నెం. 12to16 గ్ల అంకెలుగల ప్లాట్లు కలిపి 163 అంకణములు నా పేరకు కొనుగోలు చేసుకొని నెం. 2922/82, 2923 of 1982 గ్గా రిజిష్టరు చేసుకొన్నాను అందులో నెం. 12, 13గ్ల ప్లాట్లు 69 అంకణములు ఆత్రిపురపు శివస్వామి కు, నెం. 14, 15గ్ల ప్లాట్లు 69 అంకణములు ఆత్రిపురపు లాలనకు విక్రయించి 22-7-82 తేదీన నెం 3163/82, 3164/82 గ్గా నాలుగు ప్లాట్లు రిజిష్టరు చేసియున్నాను పై ప్లాట్లనే తిరిగి ఇతరులకు మోసముచేసి విక్రయించుటకు ప్రయత్నము జరుగుచున్నట్లు తెలిసినది కావున పై ప్లాట్లు మోసపోయి కొనుగోలు చేయరాదని యిందు మూలమున తెలియచేయడమైనది

—మాచవరపు వెంకటసుబ్బయ్య
W 15/168A బృందావనం
నెల్లూరు

లయన్స్ క్లబ్ - నెల్లూరు

ఉచిత చర్మవ్యాధి చికిత్సా శిబిరం

నెల్లూరు లయన్స్ క్లబ్‌వారి ఆధ్వర్యమున ఈ నెల 19వ తేది ఆదివారము ఉదయము 9 గంటలనుండి వి. ఆర్. కాలేజిలో ఉచిత చర్మ వ్యాధి చికిత్సా శిబిరము జరుగును. పై శిబిరమున గుంటూరు మెడికల్ కాలేజి చర్మరోగ నిపుణుడు లయన్ డా. పి. శోభనాద్రి, వారి బృందము చర్మరోగ పీడితులను పరీక్షించి ఉచితసలహా; పేదలకు మందులు ఉచితముగా ఇవ్వబడును. పైనదవకాశమును ఎల్లరు వినియోగించుకొన ప్రార్థన.

లయన్. వై. శ్రీనివాసరావు
అధ్యక్షులు
లయన్. డా॥ యస్. సాయినాథ్
కార్యదర్శి

జ్యోతి ప్రింటర్స్
ప్రింటర్స్ అండ్ బైండర్స్
*
జడ్జిమెంట్
తెలుగు పక్షపత్రిక
ఫోన్ : 3700

అడ్రసు మార్పు గత 12 సం॥గా కలెక్టరు ఆఫీసు ఎదురుగా ఉన్న మా సంస్థను 24/2333, దర్గామిట్ట పోస్టాఫీసు ఎదురుగా నెల్లూరు - 3 దగ్గరకు మార్చినాము. మా శ్రేయోభిలాషులకు, ఖాతాదారులకు కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఈ మార్పును వారి దృష్టికి తెస్తూ, సహాయ సహకారాలను అర్థిస్తున్నాము.

వై. శ్రీనివాసరావు

Kelvinator
REFRIGERATORS



sold and serviced in over 140 countries

స్టాకిస్ట్స్ (సేల్స్ & సర్వీస్)
సాయినాథన్ & కంపెని
(స్థాపితం: 1939) నెల్లూరు. ఫోన్: 5078

నెల్లూరు ప్రథమ అదనపు జిల్లా మునసబువారి కోర్టులో
ఓ. ఎస్. నెం. 894/75

పటాణ రజాక్‌ఖాన్ —వాది
పటాణ రహంతుల్లాఖాన్ మరియు ఇతరులు —ప్రతివాదులు

ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని గౌరవనీయ కోర్టువారి ఉత్తర్వు మేరకు కమీషనర్‌వారి ఆధ్వర్యములో 29-9-82 తేది ఉ॥ 9 గం॥కు కమీషనర్ మరియు అడ్వకేటుగారి ఆఫీసు, డోర్ నెం. 24/24, రాంనగర్, ఉస్మాన్ సాహెబుపేట నెల్లూరు-2, ఎ. సి. స్థంభమువద్ద బహిరంగ వేలము జరుపబడును. సదరు వేలములో పాల్గొన కోరువారు 28-9-82 తేదిలోగా నెల్లూరు స్టేట్ బ్యాంకు ఆఫ్ హైదరాబాద్‌లో కమీషనరువారి పేరుతో (మూడువేలు) రూ. 3000/- లు చెల్లించి డ్రాఫ్టు తీసి కమీషనరువారి వద్ద ఫైలు వేయవలయును. వేలం షరతులు కమీషనరువారి వద్ద పొందతగును.

— షెడ్యూలు —

నెల్లూరు మునిసిపల్ ఏరియా శెట్టిగుంట రోడ్డు, వార్డు నెం. 6, డోర్ నెం. 86/. EF లలో గల పూరిల్లు, రేకుల ఇల్లు, ఖాళీ స్థలము, మొత్తం 25 అంకణములకు హద్దులు- (తూ) గుంజి కొండయ్య ఇల్లు, ఖాళీ స్థలము, (ద) పటాణ రహంతుల్లా సాహెబు ఇల్లు, ఖాళీస్థలము, (ప) కమ్మ వెంకమ్మ ఖాళీ స్థలము; (ఉ) రోడ్డు ఈ స్థలములో కట్టివుంటే రాతిగోడలు కలిగిన ఒక్కొక్కటి 3 అంకణములు కట్టుబడిగల 3 పూరిళ్ళును, ఈ ఇళ్ళకు అమర్చిన తలుపులు ద్వారబంధములు, కిటికీలు, వగయిరాలు ఈ స్థలంలో వుండే కూసాలున్ను. (ప్రిలిమినరీ డిక్రీ ప్రకారము)

కొండూరు సూర్యనారాయణ,
అడ్వకేటు/కమీషనరు,
24/24 రాంనగర్, ఎ. సి. స్థంభం దగ్గర,
ఉస్మాన్‌సాహెబుపేట, నెల్లూరు-2. ఫోన్: 5099

పొటాష్
వరిపొలాలు పండించును
రైతుల హృదయాలు పరవశించును



కావలి చౌకడిపోల అబందర!

కావలి టౌన్‌లో చౌకడిపోల నిర్వహణ అబందరగా, అవకతవకగావుంది. టౌన్‌లో 19 చౌకడిపోలుంటే, వాటిలో ముప్పాతిక భాగం విల్లరంగళ్ళవారిలేటిలోనే నిక్కుక పోయాయి; అన్నీ ట్రంకురోడ్డులోనే కేంద్రీకృతమైనాయి. దీని ఫలితంగా వెంగళ రావునగర్, వైకుంఠపురం, ఇందిరా కాలనీ, పాతవూరు వగైరా దూర ప్రాంతాలవారికి సరుకులు సరిగా అందడం లేదు. ఈ ప్రాంతాలనుంచి వినియోగదారులు వరకు వచ్చిందీ, లేనిదీ తెలుసుకొని పోయేలోగానే, అమ్మకం ముగిసినట్లు బోర్డు తిప్పేస్తున్నారు పామాలిన్ నూనె విషయంలో ఇది ఎక్కువగా జరుగుతున్నది.

క్రిందటి నెల చౌకడిపోలలో పక్కెర తోపాటు, ముక్కిపోయిన బియ్యం అంటగట్టారు. పద్దన్నవారిని తూష్కారంగా మాట్లాడారు. ఒక పత్రికావిలేఖరికికూడా ఈ అనుభవం ఎదురైంది.

ఈ మధ్య పామాలిన్ ఆయిల్‌లో కల్తీ జరిగింది. ఇది తెలిసిన వెంటనే తాసిల్దారుగారు శాంపిల్సును రసాయన పరీక్షకు పంపారు.

ఏమైనా, చౌకడిపోలను అన్ని ప్రాంతాలవారికి అందుబాటులోకి తేవడం, కొలతలు, తూకం సక్రమంగా వుండేటట్లు చూడడం అవసరం.

కిరోసిన్ కుంభకోణం : గుర్రం ప్రకాశరావు అనే రిటైల్‌డీలరు కిరోసిన్‌ను అక్రమంగా దాచాడన్న అనుమానంమీద అతని అంగడిని తనిఖీ చేసి రికార్డు స్వాధీనం చేసుకొన్నారు. రికార్డుకంటే 248 లీటర్ల కిరోసిన్ ఎక్కువ వుండిందట. ఐతే, తనిఖీ తర్వాత అతని గోడౌను అధికారులు సీలువేస్తే, రాత్రికి రాత్రి సీలు ఊడబెరికి స్టాకు తప్పరించారట.

నీటికటకట:-టౌన్‌లో మంచినీళ్లకు కటకటగా వుంది వైకుంఠపురం, వెంగళరావు నగరు, ఇందిరా కాలనీ, కిరేటిమిట్ట, జనతాపేట, పాతవూరు ప్రాంతాలలో

> కావలి
> కబుర్లు

బావులన్నీ ఇంకిపోయాయి. రైల్వే స్టేషన్‌లో, బస్టాండులో ప్రయాణీకులకు మంచినీళ్ళు పుట్టడంలేదు. మునిసిపల్ కొళాయిలలోకూడా నీటిసరఫరా మందగించింది. కొన్నివార్డులలో పరిస్థితి మరీ కటకటగా వుండడంచేత ట్యాంకులతోనీరు సరఫరా చేస్తున్నారు.

పరిస్థితి ఇట్లావుంటే, మొన్న 31 తేది మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో అసలు మంచినీటి విషయమే ప్రస్తావలేదు, ప్రతిపక్ష సభ్యులుకూడా ఆ సంగతి ఎత్తలేదు. ఒక అధికారపక్షం కౌన్సిలర్ మాత్రం ఈ నిర్లక్ష్యధోరణికి నిరసనగా వాకౌట్ చేశాడట.

బోగస్ బడి :- దారావారిపేటలో వున్న ఎలిమెంటరీ స్కూలులో పిల్లలేలేరు; బడి పంతులు మాత్రం రంధన్‌గా వెలయ్యేసరికి జీతంరాళ్ళు జేబులో వేసుకొని వెళ్తున్నారట. జీతమెక్కువేగాదు- బడి భవనానికి బాడుగ, స్వీపరుకు జీతం వగైరాలు కూడా చెల్లిస్తున్నారు.

ఈ బడిలోని టీచరంటే అందరికీ భయమట. అందువల్ల అతన్ని అక్కడ్నుంచి మార్చడానికి మునిసిపాలిటీ సాహసించలేకపోతుందట. సిగ్గుచేటు!

విచారణ:-కలిగిరి పోలీసు స్టేషన్‌లో వింజమూరుకు చెందిన ఇద్దరు వ్యక్తులను అక్రమంగా నిర్బంధించి, హింసించారన్న ఆరోపణమీద కావలి ఆర్.డి.ఓ. శ్రీ పి. సుందరకుమార్ మేజిస్ట్రియల్ విచారణ జరిపారు.

అవార్డులు :- జవాహర్ లెక్చరర్‌సేకర జిలో మెప్పుకోదగిన ప్రతిభ చూపిన, మునిసిపల్‌స్కూలు టీచరు శ్రీ పి. శ్రీనివాసులునాయుడు, సిర్వోదయ పి. ఇ. టి. శ్రీ బాష్కరరాజు; సమితి టీచర్లు శ్రీ ఎం. వెంకయ్య, శ్రీమతి ఫాతిమాబేగం సెప్పన్ అవార్డు పొందారు.

విద్యార్థి సంఘం

జవహర్‌భారతి విద్యార్థి సంఘానికి అధ్యక్షుడుగా శ్రీ వి రమణబాబు, ఉపాధ్యక్షుడుగా శ్రీ జె ప్రభాకరరావు, కార్యదర్శిగా శ్రీ జె. హెచ్ ధర్మరాజు, సహాయ కార్యదర్శులుగా శ్రీ ఎస్. రాజశేఖరరావు శ్రీ ఎం.ఎస్. రెడ్డి ఎన్నికయ్యారు వీరంతా పి.డి.ఎస్.యు. సంస్థకు చెందినవారట. విద్యార్థిని ప్రతినిధిగా ఎస్.ఆర్ గిరిజ ఎన్నికైంది. ఆమె డి ఎస్ యు. సభ్యురాలట.

కృష్ణాపట్నం కాలనీ
(2వ పేజీ తరువాయి)

రవుతుంది; గృహనిర్మాణాల పథకాలతీరు చూస్తే ఈవిషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనిపిస్తుంది ఇల్లు చిన్నదైనా ప్రజల సౌకర్యాలకు, అభిరుచులకు అనుగుణమైనదికాదు, అభిరుచులంటే 'పోష్' బంగళాలు కావాలనికాదు; వున్నంతలో బాగుండాలని, మెలిగేదానికి అనుకూలంగా వుండాలనేదిమాత్రమే మా ఉద్దేశం. ప్రభుత్వం కడుతున్న ఇండ్లు అన్నివిధాల అధ్వాన్నమైనవి, నాసిరకమైనవి. సందేహం లేదు! రోజురోజు కూ ధరలు పెరుగుతున్నా, కూలీలు పెరుగుతున్నా, ఎస్టిమేషన్ వేసినతర్వాత ఏండ్లుపూండ్లుగడిచినా మొత్తం మారదు; హంగులుమాత్రం అక్షరాలా అమలు జరగాలి! దానికితోడు కట్టించేవాడికష్టం గిట్టుబాటుగావాలి!! ఇక ఆయిండ్లస్థితి ఎట్లావుంటుంది? కృష్ణాపట్నం పర్యంప్ వర్షంకంటే భిన్నంగావుండే అవకాశముందా? ప్రభుత్వాధిపతులు ప్రజాప్రతినిధులమని చాటుకుంటారుగాని, అదంతా మోసం! వాస్తవవిషయాలు వారుచూడరు, వినరు; చూసినా విన్నా జడులుగా వ్యవహరిస్తారు. లేకుంటే పేదవారియిండ్లకు ఈ దుర్గతిపడుతుందా? ఇండ్లన్నీ 'బెనిఫిషరీస్' కట్టుకుంటున్నట్లు లెక్క. మొన్న కౌన్సిల్‌లో గృహమంత్రి ఈవిషయాన్ని బల్లగుద్దివాదించారు. ఇలాంటివారిని కండ్లుండి చూడలేని గ్రుడ్డివారమనుకోవాలి! ఏపేదవాడు ఇల్లుకట్టుకోగలిగిన స్థితిలో వున్నాడు? ఏపేదవాడు సరిగూపాయిలు అడ్వాన్సు పెట్టగలిగినస్థితిలోవున్నాడు? అత్యవసర సేనుకోదలిస్తేతప్ప 'బెనిఫిషరీ' కట్టుకుంటున్నాడనుకోలేము. వాళ్ళ పేరుతో ఇంకొకరు కట్టవలసిందే. వారికి వశాలానికి నిధులు, సిమెంట్ వగైరాలు అందవు. అందువల్ల నిర్మాణంలో కాలయాపన జరిగిపోతూవుంటుంది. నిర్మాణంకోసంవున్న పూరికొంపను పూడబెరికి తాత్కాలికంగా అతుగ్గా వేరేచోటవేసుకున్న పేదవాడు, ఏళ్ళసర్యంతం వానకు తడుస్తూ, ఎండకుమాడుతూ వుండిపోవలసివస్తున్నది.

సిమెంటు వగైరాలు తప్కరించకుంటే కంట్రాక్టరనేవాడికిమాత్రం ఎట్లా గిట్టుబాటవుతుంది? దొంగతనం చేయకుంటే అతనిచెత్తికి చేతులురావా? అందువల్ల ఎస్టిమేషనే చాలీచాలనిదైతే, అందులో కంట్రాక్టరుభాగంపోతే, ఇక మిగిలేది పిచ్చుకగూళ్ళవంటి ఇళ్లేకదా? ఒకకాలనీ వాసులు చెప్పారు, అనేకసార్లు చెప్పారు- నిర్మాణం అధ్వాన్నంగా, మరీ అధ్వాన్నంగావుందని, ఇంటికి నలభైబస్తాల సిమెంటు కేటాయింపువుంటే, ఇరవై బస్తాలు వాడివుంటారన్నారు. ఇసుకకు పరిపూర్ణ స్వేచ్ఛట; సిమెంటుతో ఎన్ని పాళ్ళలో కలిపివుంటుందో చెప్పలేకున్నారు. గోడకడితే ఆసిమెంటు మట్టిపలె వ్రేలితో గీరితే వచ్చేస్తున్నదన్నారు. ఫ్లోర్ వగుస్లు పోసిందన్నారు. వర్షానికి వురుస్తున్నారు. ఇంకేవేవోచెప్పారు. కాని వాళ్లు మూగజీవులు: వీటినిగూర్చి అడగడానికి భయం; చెప్పడానికి భయం. అటు ఇటు ఎవరూలేకుండా చూసి తమలోని ఆవేదనను ఇతరులముందు వెలిబుచ్చారు. అటువంటి నోరులేని పేదవారికి అన్యాయం జరిగిపోతున్నది. హరిజన గిరిజన బలహీన వర్గాలని దండకంచదివి మొసలి కన్నీరు కార్చడంతప్ప, మనమూ నిస్సహాయులుగా నోరుమూసుకొని కూర్చోవలసి వస్తున్నది.

ఈ ఇళ్లసమస్యనుగూర్చి వ్రాయాలంటే భారతమంత అవుతుంది. ప్రభుత్వం ఒక కమిటీని నియమించి సమగ్రంగా దర్యాప్తు జరపగలిగితే ఇండ్లమీద చెప్పేస్తున్న కోట్లాది ధనం ఏవిధంగా బూడిదలో పోసిన పన్నీరవుతున్నదో విదితమవుతుంది. గృహనిర్మాణ పథకాలకు సంబంధించి అన్నివిషయాలు పరిశీలించుటకు ఒక సంఘాన్ని నియమించడం అవసరం.

ఇంకొక సంఘాన్ని నియమించడంకూడా అవసరం లేక్కలేదైను, దానికి తగిన ఎస్టిమేషను-ఈ సంఘం సిఫారసు చేయగలగాలి. ప్రభుత్వం ఆమోదించాలి. పది బడులు ఒక యిల్లు కట్టించినా అది అన్నివిధాల బాగుండాలి!

బ్రిటన్‌లో భారతీయులు
(3వ పేజీ తరువాయి)

తత్వంగా, ఒక పరిపాలక విధానం, ఒక విమోచనా శక్తిగా బ్రహ్మాండంగా కృషి చేసి చరిత్రాత్మకమైపోయింది. కాని తరువు ఎదుర్కొనే శక్తులు అంతరంగికంగా మార్పులు పెద్దవి కోరినప్పుడల్లా సంఘర్షణలు రావే వస్తున్నవి.

ఎర్రటివారు ఆత్మపరీక్షచేసుకొని తమ ఉద్యమాన్ని అంతరంగికంగా ఎదిరించే సమస్యలను సమగ్రంగా భేదించి ఒక వెలుగురాబట్టుచేసుకొందురుగాక! లేకుంటే విక్కులు పకపు. పెరుగుతవి.

ఎర్రటి ఉద్యమాన్ని ప్రపంచాన వక్కటిద్దే నాయకత్వం, సమష్టి నాయకత్వం రావడం చాల అవసరం. అవసరాన్ని తీర్చే శక్తి కూడా అవసరం రాగానేవస్తుందంటారు. కావచ్చును. కాని. ఎప్పుడది వచ్చేదీ చూచాయగానైనా తెలిస్తే బాగా వుండును.

o o o

దక్షిణాఫ్రికా (మన మహాత్మునికి ప్రథమ రాజకీయ దశలో పునర్జన్మనిచ్చిన సీమ) లోని అత్యధిక సంఖ్యాకులు మేల్కొన్నారు. కరడు కట్టిన శ్వేతముఖులు మినహా ఇతర వర్గాలవారు తరగతుల వారు అత్యధిక సంఖ్యాకుల మెజారిటీ పరిపాలన రావలెననే కాంక్షిస్తున్నారు. అందుకై పాటుపడుతున్నారు. వారి పోరాటానికి ప్రతీక అయిన నెల్సన్ మాండేలా అఖండ త్యాగశీలాన్ని మన ప్రభావి, తన పర్యటనలో ప్రశంసించడం సముచితం.

ప్రశ్నలు-జవాబులు

పి. ఎస్. మురళీకృష్ణ-నాయుడుపేట

రాజబాబు చలనచిత్రాలకు గుడ్‌బై కొట్టేశారా?

• రాజబాబు గుడ్‌బై కొట్టలేదు. పరిశ్రమే ఆతన్ని దూరంగా ఉంచింది.

నిర్మల నెల్లూరు

దర్శకుడు వి. మధుసూదనరావు హైదరాబాదులో ప్రారంభించే ఫిలిం ఇన్‌స్టిట్యూట్‌లో ఏక్టింగ్‌కోర్సు శిక్షణ ఎంతకాలం వుంటుంది? పార్ట్‌టైం క్లాసులుంటాయా?

• ఏదీ నిర్ణయం కాలేదు. అవన్నీ ఆలోచనలోనే ఉన్నాయి.

కె. వి. సత్యనారాయణ గూడూరు

కొత్తతారలతో తీసిన చిత్రాలు విజయవంతమౌతున్నాయి; పాతవారితో తీసినవి పడిపోతున్నాయి ఎందువల్ల?

• పాతవ తారాగణంతో నిర్మించేటప్పుడు కథవిషయమై, చిత్రీకరణ విషయమై జాగ్రత్తపడ్డారు. పాతతారలతో

> ## ప్రశ్నలు
> ఈ క్రింది చిరునామాకు పంపండి
> **Kolanu BramhanandaRao**
> **20, Doraiswami Gramani Street,**
> **MADRAS-600026.**

అయితే తారలవల్లనే సగం కలెక్షన్స్ వస్తాయనుకుంటారు. అక్కడే దెబ్బ తింటున్నారు.

ఏ. పి. రావు వింజమూరు

భానుమతి తీసిన రచయిత్రి, ఇంకోటి ఎందుకింకా విడుదలకాలేదు? అంటాడోళ్ళ రాండాము అసలు విడుదలకాదా?

• భానుమతి తీసిన 'రచయిత్రి', 'ఒక నాటి రాత్రి' చిత్రాలను పీజనమాసకొని లక్ష్మీ చిత్ర వారు విడుదలచేస్తారు. ఈ రెండూకాక ఇప్పుడు 'భక్తధృవ మార్కండేయ' చిత్రాన్నికూడా ఆమె తీసింది.

'అంటాడోళ్ళ రాండాము' చిత్రంకూడా పూర్తయింది. చిత్రంబాగుందికూడా. కాని కొన్నిటిటిగేషన్లలో చిక్కుకుని విడుదల ఆగిపోయింది. అవన్నీ తీరిపాయని త్వరలో విడుదలచేస్తామని నిర్మాతలన్నారు.

ఐ. బాబు చిత్రగుంట

వాణిగు స్తంభాలాట నటి తులసి చిరునామా?

• నెంబరు 10, రామానుజం స్ట్రీట్, టి. నగర్, మద్రాసు - 17

కె. ప్రసాద్ నెల్లూరు

భారతి కన్పించటంలేదేమి?

• పెళ్ళిచేసుకొని సెటిలయింది.

పి. రమేష్‌బాబు ఉద్దావారిపాలెం

ఎన్. టి. ఆర్. సినీ ఆకాశంనుంచి రాజకీయ సముద్రంలో దూకాలనుకొంటున్నారు. గట్టెక్కుతాడా?

• సముద్రంలో దూకినవాడు ఈతచేతనయితే బయటపడతాడు లేకపోతే....

గళ్ళా శేషయ్య దామెగుంట

త్రిపాత్రాభినయం చేసేవ్యక్తిని, ఒకే సారి మూడుపాత్రల్లో పక్కపక్క చూపాలంటే ఎట్లా?

• మూడుపాత్రల్ని ఒకేసారి చూపాలంటే మాస్క్ షాట్స్ చాలాతీయాలి. ఎక్కువకాలం వృథా అవుతుంది.

ద్విపాత్రాభినయానికి శోభన్ గుడ్‌బై!

శోభన్‌బాబు ఒకేచిత్రంలో రెండు విభిన్నపాత్రల్ని ధరిస్తుండటం సాధారణమైంది. 'తాసిల్దారుగారి అమ్మాయి' చిత్రంలో ప్రారంభమైన శోభన్‌బాబు ద్విపాత్రాభినయం మొన్నటి 'ప్రతీకారం' వరకు సాగింది.

ఎప్పుడో అరుదుగ నటిస్తే 'వెరైటీ'గా ఉంటుందికాని ప్రతిచిత్రంలోనూ రెండు పాత్రల్నిధరిస్తే ప్రేక్షకులకు 'బోర్' కొడుతుంది.

ఈ విషయాన్ని శోభన్‌బాబు ఇప్పుడు గ్రహించినట్టున్నారు - ఇకమీదట ద్విపాత్రాభినయం చేయదలచుకోలేదని అన్నారాయన.

నిజాన్ని ఇప్పటికైనా ఆయన గ్రహించినందుకు అభినందించాలి.

"మా ఇంటాయనకథ"

ఈమధ్య "మా ఇంటాయనకథ" అనే చిత్రాన్ని మాకాను చంద్రమోహన్, సులక్షణ హీరో హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంద్వారా కె. వి. ఫణీంద్ర అనే దర్శకుడు, డి. నారాయణవర్మ అనే రచయితపరిచయం చేయబడ్డారు.

ఫణీంద్ర కూర్చిన ఈ చిత్రకథను స్క్రీన్‌ప్లేకూడా అతనేరాశాడు. స్క్రీన్‌ప్లే సక్సెస్‌ఫుల్‌గావుంది. నారాయణవర్మ మాటలు ఎంతోరాణిస్తాయి. ప్రతి డైలాగుకు ప్రేక్షకులు నవ్వుతున్నారు. ఈమధ్యకాలంలో డైలాగులకు నవ్వుకొన్నంతగా ఒక్కచిత్రమూ రాలేదు.

మొదటినుంచి చివరివరకూ ప్రేక్షకుల్ని నవ్వుల్లో ముంచెత్తే చిత్రం 'మా ఇంటాయనకథ'.

కోడి రామకృష్ణ

"ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య" చిత్రంలో కోడి రామకృష్ణ దర్శకుడుగా దాసరికి ఒక ఫియెట్ కారును యిచ్చారు. అలాగే దాసరిదగ్గర శిష్యరికంచేసిన కోడి రామకృష్ణ తొలిసారిగా దర్శకత్వం వహించిన 'ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య' చిత్రం రజతోత్సవం చేసుకుంది. రామకృష్ణకుకూడా రాఘవ ఒక ఫియట్‌కారు యిచ్చారు.

ఇప్పుడు కోడి రామకృష్ణ వచ్చే ఏడు వరకూ ఆరేడు చిత్రాలకు దర్శకత్వం వహించబోతున్నారు!

> ## సినిమా ★ ★ కొలను బ్రహ్మానందరావు

స్థిరపడినట్లే! ఆయన దర్శకత్వం వహించిన రెండవచిత్రం 'తరంగిణి' కూడా పూర్తయింది. అక్టోబరు 17 తేదీన మద్రాసులో 'ఇంట్లో రామయ్య వీధిలో కృష్ణయ్య' రజతోత్సవ వేడుకలు జరుగుతాయి.

ప్రతాప్ ఆర్ట్స్ పతాకంపై రాఘవ నిర్మించిన 'తాత మనవడు' చిత్రానికి దాసరి నారాయణరావు తొలిసారిగా దర్శకత్వం వహించారు. ఆ చిత్రం ఘనవిజయం సాధించినప్పటి రాఘవ

కేరళ యూనివర్సిటీకి అక్కినేని విరాళం

లోగడ అక్కినేని ఆంధ్రా యూనివర్సిటీ మద్రాసు యూనివర్సిటీలకు ఒక్కొకదానికి 25 వేలు విరాళాలిచ్చారు.


ఇప్పుడు ఆయన నటించిన 200వ చిత్రం 'మేఘసందేశం' సందర్భంగా మద్రాసులో దాసరి నారాయణరావు అక్కినేని అభినందనసభను నిర్వాహణ చేయబోతున్నారు. ఈసభలో అక్కినేని నాగేశ్వరరావు కేరళ విశ్వవిద్యాలయానికి పాతికవేల రూపాయల విరాళాన్ని అందిస్తారు. ఈ సభలో శివాజీగణేశన్, రాజ్‌కుమార్, ప్రేమ్‌నజీర్ పాల్గొంటారు. మళయాళ చిత్రరంగంలో మకుటంలేని మహారాజులా వెలుగుతున్న ప్రేమ్‌నజీర్ ఐదువందల చిత్రాల్లో హీరోగా నటించినవిషయం పాఠకులకు తెలిసే వుంటుంది.

నిర్మాతల్ని ఆకర్షిస్తున్న అమరావతి

గుంటూరుజిల్లాలోని అమరావతి యిప్పుడు తెలుగుచిత్ర నిర్మాతల్ని ఆకర్షిస్తోంది. అక్కడి దేవాలయం, ప్రక్కనే ప్రవహిస్తున్న కృష్ణానది, నదిలోనిరాళ్ళ అందమైన దృశ్యాలు

కె. విశ్వనాథ్ సప్తపది చిత్రాన్ని అక్కడేతీశారు. బాపు దర్శకత్వం వహించిన 'పెళ్ళీడు పిల్లలు' షూటింగ్ కూడా అక్కడే జరిగింది.

ఇప్పుడు కె. ఎస్. నరసింహారావు దర్శకత్వాన 'మంజీరనాదాలు' అనేచిత్రం కూడా అమరావతిలోనే సెప్టెంబరు 1 తేదీ నుంచి షూటింగ్ జరుగుతుంది.





కొనండి!

7 సంవత్సరాలు గ్యారంటీ

ఎక్‌చేంజి ఆఫర్ తో

మరియు ఉచిత బహుమతి పొందండి

—ఆథరైజ్డు డీలర్లు—

రామకృష్ణ ఎలక్ట్రానిక్సు

ట్రంకురోడ్డు-నెల్లూరు

ఫోన్ : 3919

నెల్లూరు అ॥ డి॥ ము॥ కోర్టులో
O. S. No. 1446/1981

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
నెల్లూరు బ్రాంచి —వాది

Vs.

శెత్తలూరు రమేష్ వగైరా—ప్రతివాదులు

7వ ప్రతివాదికి నోటీసు

D 7) శ్రీ కాంతమ్మ W/o. Not Known ఉప్పలపాడు, H/o, పెద పుత్తేడు, కోవూరు తాలూకా, నెల్లూరుజిల్లా —ప్రతివాదులు

ఇతరులతోకలుపుగ మీకు తెలియ చేయునదేమనగా పై నెంబరు వాదికి రావలసిన బాకీమొత్తము రూ. 8825-20 పై. రాబట్టుకొనే నిమిత్తము మీమీద దావా వేసియున్నారు. సదరు దావా నోటీసు మీకు త్వరలో 5-10-82 తేదికి వాయిదా వేయబడి వున్నది. సదరు 5-10-82 తేదిన మీరు పై కోర్టులో ఉదయం 10 గంటలకు హాజరై అక్షేపణలు ఉన్న యెడల స్వయముగ గాని, వకీలుద్వారా గాని తెలుపుకొనవచ్చును. లేని యెడల సదరు కేసు మీ పరోక్షముగ తీర్మానించ బడును.

—యం. గోపాలాచారి
వాది అడ్వకేటు

నెల్లూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో
A. T. C. 231/81

శ్రీ కైలాసనాథస్వామి దేవస్థానం బ్రహ్మదేవం, పై ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు —పిటిషనరు.

Vs.

ఈపుల వెంకట్రామిరెడ్డి,
S/o వెంకమ్మారెడ్డి
సాకిన్: బ్రహ్మదేవం గ్రామం
ఇందుకూరుపేట తాలూకా నెల్లూరుజిల్లా
అనువారికి

పిటిషనరు మీమీద డికెట్సీ అను క్రింద ఎవిక్షను పిటిషను దాఖలు చేసి నందున మీకు అక్షేపణలున్నయెడల తేది 19-10-1982 పగలు 11 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవచ్చును, లేనియెడల మీ పరోక్షమునందు పరిష్కరించబడును.

—కె. నిమల
పిటిషనరు అడ్వకేటు

ఐ. ఆర్. 20

కేడిలేని వరివిత్తనములు మావద్ద ఉన్నవి. అమ్మబడును.

—వివరములకు—

చల్లా సుధాకరరెడ్డి
ఈదులవారిపాలెం
(బ్రహ్మదేవికి 1 మైలు దూరం)

ఇల్లు అమ్మబడును

కావలి శ్రీరామ్ హాలు ఎదురుగావున్న మిద్దె యిల్లు అమ్మబడును. వివరములకు ఈ క్రింది అడ్రస్‌లో వాకోసంప్రదించండి

ఏ. రాజకుమారి రోహిణి
అడ్వకేట్
జిల్లాకోర్టు భవనములు
నెల్లూరు.

విల్లకూరు గ్రామపంచాయితీ

టెండరు ప్రకటన


నెల్లూరుజిల్లా నాయుడుపేట తాలూకా విల్లకూరుగ్రామపంచాయితీకి 1982-83 సంవత్సరమునకు కావలసినట్యూబులైటు సెట్లు సప్లయి చేయుటకు ఆథరైజ్డు డీలర్ల నుండి 20-9-82 సోమవారం సాయంత్రం 4 గంటల వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి టెండర్లు అదే రోజు సాయంత్రం 4-30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున సర్పంచ్ గారిచే తెరువబడును మిగిలిన వివరములు పంచాయితీ కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును

వివరం : 40 వాట్సు 4 అ. ట్యూబ్ లైటు సెట్లు 17 క్లాంప్స్. ఫిక్చర్సు. చోక్, స్టార్టరు పైరుతోసహా (క్రాంప్టన్ కంపెనీ ఒరిజినల్ మాత్రమే) టెండర్లు స్వీకరించుటకు నిరాకరించుటకు అన్ని హక్కులు పంచాయితీ సర్పంచ్‌గారికి పూర్తి అధికారము కలదు.

ధరావత్తు రూ. 500/-లు

కావులూరు సుందరరామిరెడ్డి
సర్పంచ్, విల్లకూరు,
శీలపాటూరు P.O. కాళహస్తి S.O.
నాయుడుపేట తాలూకా

అందమైన దృఢమైన బీరువాలకు



డీలర్సు:

రావ్ అండ్ రామ్

నెం. 4, ఎ. వి. బిల్డింగ్స్,
ట్రంకురోడ్డు-ఫోన్ 4497 నెల్లూరు.

మావద్ద
ఎక్సైడ్ బ్యాటరీలు, ఆఫీసు ఫర్నిచర్స్, నవారు ఫోల్డింగ్ మంచములు పైరుమంచములు మరియు "అల్లారామ్" బీరువాలు, హోల్ సేల్ గాను రిటైలుగాను లభించును.

ఇంటింటిరామాయణం

(4వ పేజీ తరువాయి)

ఇక, 'ఆవేర్' గృహనిర్మాణ పథకాలలో రెండవదగి రు 5500 లతో జిల్లాలో కట్టించదలచిన 626 యిళ్ళు. అవి కోవూరులో 530, నావిలేటిపాడులో 96 యిళ్ళు

కోవూరులో 530 యిళ్ళకుగాను, మొన్న ఏప్రెల్‌లో 170 ఇళ్ళు మొదలు పెట్టారు. పని వేగంగా జరుగుతూంది; కాలనీ లక్కనియిళ్ళతో, విశాలమైన వీధులతో చూడముచ్చటగా రూపొందుతూంది మంత్రివర్యులు శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డి పట్టుదలవల్ల వచ్చిన కాలనీయిది.

ఐతే దీనికి అడ్డంకులు లేకపోలేదు. రు 5500 లలో సర్కారువారు వెయ్యి రూపాయలు ఉచితంగా యిస్తామన్నారు పోతే బ్యాంకులనుంచి రెండేసి వేలు అప్పుగా పొందాలి; మిగతామొత్తం- అది ఎంతైతే అంతా- 'ఆవేర్' భరించుకోవాలి అదీ పథకం. ప్రభుత్వం నుంచి రావల్సిన వెయ్యిరూపాయలు డబ్బుగా కాకుండా, సిమెంటుగా యిస్తున్నారు; ఆ ఏర్పాటు బాగానేవుంది. ఇకపోతే, బ్యాంకులఅప్పు ఇంతదాకా ఒక్కబ్యాంకు కూడా ముందుకు రాలేదట అదేమయ్యా అంటే, అప్పుతీసుకొంటారేగానీ తీర్చే బాధ్యుడుండడని వారిగోడు అదీ నిజమే ననుకోండి; ఐనా ఏదోవిధంగా రాబట్టుకోవాలిగానీ అంతమాత్రానే డబ్బు యివ్వకుండా బిగపట్టుకుంటే ఎట్లా?

కోవూరు కాలనీలో 170 ఇళ్ళ దాదాపు పూర్తి కావచ్చాయి. ఐనా యింతదాకా బ్యాంకుల నుంచి రావల్సిన 2000 లు రాలేదంటే. ఇక నమ్మందనే నమ్మకం లేకుండాపోవచ్చు! బ్యాంకు రుణమే రాకపోతే, 'ఆవేర్' ఈ పథకాన్ని పరిమితం చేసుకొనే ఉద్దేశంలో వుంది. మొత్తం 530 యిళ్ళకుగాను, ఏ మూడు వందల యిళ్ళో కట్టించి చేతులు కడిగేసుకోవచ్చు.

పోతే, నావిలేటిపాడులో 96 యిళ్ళకు మూడు నెలల క్రితం పునాది రాయి వేశారు. వాటికింకా ఇంజనీరింగ్ శాఖ నుంచి ఆమోదంలభించలేదట ఒక్కొక్కటి రు 5500 లలో నిర్మించే ఆ యిళ్ళకు రెండేసి వేలు అప్పుగా యివ్వడానికి సిండికేట్ బ్యాంక్ సిద్ధంగా వుంది కాబట్టి, తప్పు ఆల్పంది వుండకపోవచ్చు.

-ఇదీ జిల్లాలో యిప్పటి 'ఇంటింటి రామాయణం' మొత్తమ్మీద ఈ పథకం ఆరంభ శూరత్వంగా వుంది. వెయ్యి రూపాయల యిళ్ళు అవి యిళ్ళు అనదగినవిగా లేవు. సెమీ పర్మినెంట్ యిళ్ళు కూడా అంతంత మాత్రంగానే వున్నాయి. ఇక శాశ్వత గృహాలనబడేవి కూడా ప్లాన ప్రకారం లేకపోవడం, లోపలి సిమెంటు పూత లేక పోవడంతో అసంతృప్తిగా తయారయ్యాయి.

ఇట్లా వుంది జిల్లాలో గృహనిర్మాణ పథకం అసలు మొదట కట్టించదలచినవి-లేదా కట్టిస్తామని చెప్పిన-యిళ్ళలో సగమైనా కట్టిస్తారా అనేది పెద్ద ప్రశ్నార్థకం! దానికి జవాబిచ్చేవారేరంటే, ఈ ఇంటింటి రామాయణం యింతిగా విపాదాంతం కావచ్చునంలేదు ○

మాటకచేరి

(4 వ పేజీ తరువాయి)

పాఠ్యపుస్తకాల విషయంలో ఎక్కడో అమెరికాదేశంలోని టెక్సాస్‌దాకా వెళ్ళనవసరంలేదు; మనపొరుగునవున్న తమిళనాడును చూచినా చాలు-మనం సిగ్గుతో తలొంచుకోవలసి వస్తుంది ఇటీవల ఒక్సారి నుంచి వెలువడే 'తొలకరి' అనే వారపత్రిక పాఠ్యపుస్తకాల ధరల్లో మనకు తమిళవారుకువున్న తేడాను విశదంగా చూపింది. ఆరోతరగతి పుస్తకాలు తమిళవాడులో రు 14-50 లయితే, మన ఆం. ప్ర ఎంతో తెలుసా? అక్షరాలా ముప్పయినాలుగు రూపాయలా ఇరవై పైసలట "తొలకరి" ఇచ్చిన వివరాలు చూడండి-

ఆరోతరగతి తమిళవాచకం రూ. 1-60 పైసలైతే, అదే మన తెలుగువాచకం రు. 2-40 ఏడో తరగతి తమిళవాచకం రు 1-70 అయితే తెలుగు వాచకం రు 2-10. ఉపవాచకం రెండు రూపాయలు. మిగిలిన పుస్తకాల కథా కమామీషుకూడా చూస్తారా?

పుస్తకం	తమిళవాడు వెల	ఆం. ప్ర. వెల
ఆరోతరగతి :		
ఇంగ్లీషు	రు 1-60	రు. 2-90
.. ఉపవాచకం	0-60	1-70
లెక్కలు	3-50	7 60
సైన్సు	3-00	6-70
చరిత్ర	2-50	5-89
భూగోళం	1-70	

ఏడోతరగతి మొత్తం పుస్తకాలుతమిళవాడులో పదిహేను రూపాయలైతే, ఆం ప్ర లో రు 34-30లు, చూడండి—

ఇంగ్లీషు	రు. 1-80	రు 4-00
.. ఉపవాచకం	0 50	2-00
లెక్కలు	3-70	6-70
సైన్సు	5-00	7-60
చరిత్ర	2-30	7 80
భూగోళం	2-00	(సోషల్)

పుస్తకాలధరల్లో యింతతేడా ఎందుకుండాలో ఏలినవారికే తెలియాలి పోనీ ధరలుగా పుస్తకంలోని సరుకు, దానిపేజీల సంఖ్య సంబట్టి వెలనిర్ణయం జరుగుతుంది. ఒక్కొకసారి చాలా తక్కువ పేజీలున్న పుస్తకాలకు ఎక్కువ ఖరీదు పెట్టడం జరుగుతుంటుంది. కాని అక్కడ పేజీలకాదు ముఖ్యం; పుస్తకంలోని విషయాన్నిబట్టి ఖరీదు నిర్ణయిస్తారు. మన ఆరు ఏడుతరగతుల పుస్తకాలు ఆకోవకు చెందిన బృహద్గ్రంథాలని ఏలినవారి ఉద్దేశమో యేమో తెలియదుగాని, తమిళ పాఠ్యపుస్తకాలతో పోలిస్తే, పేటపేజీలు తక్కువే! మన ఆరోతరగతి పుస్తకాల మొత్తంపేజీలు 1272 కాగా, తమిళ పుస్తకాల మొత్తంపేజీలు 1366.

అసలుగా తమిళ పుస్తకాలకంటే మన పుస్తకాల్లో తప్పులు ఎక్కువగా వున్నాయని వెల ఎక్కువపెట్టారేమో తెలియదు!

— గోపి

పంచాంగం

ఉత్తరం కార్తె

సెప్టెంబరు 13 తేది తె. 4-31 గంటలకు ఉత్తరకార్తె ప్రవేశము

సెప్టెంబరు తిథులు

11 శని అష్టమి ఉ. 8-26 గం. వ.
12 ఆది నవమి ఉ. 6-02 గం. వ.
దశమి తె. 3-44 గం. వ.
13 సోమ ఏకాదశి రా. 1-10 గం. వ.
14 మంగళ ద్వాదశి రా. 10-50 గం.
15 బుధ త్రయోదశి రా. 8-40 గం.
16 గురు చతుర్దశి సా. 6-54 గం. వ.
17 శుక్ర మహాలయ అమావాస్య సా. 5-24 గం. వ.

—విష్ణుగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

పొలం అమ్మబడును


నెల్లూరుజిల్లా, కోవూరు తాలూకా చౌకచర్ల గ్రామంలో. పల్లపు భూము క్రింద ఒకే మడవ క్రింద ఒకే సట్టుగా, కలిగిరి రిజర్వాయరు క్రింద షుమారు 65 ఎకరముల డెల్టామాగాణి దీనికి సంబంధించి పెద్దపశువుల కొట్టము, వడ్లకొట్టు. 9 అంకణముల మిద్దె మొత్తముగాగాని, విడివిడిగాగాని వెంటనే అమ్మబడును.

—: వివరములకు :—

వాసిలి పద్మయ్య,
6/18. పూలతోట. తూర్పువీధి,
గూడూరు — నెల్లూరుజిల్లా

భారతదేశమంతటా ముందడుగేసే రైతులందరూ నమ్మినది, ఎంచుకుంటున్నది

ఎల్ & టి ఎమ్‌టి స్టార్-డెల్టా స్టార్టర్లు: సెమీ-ఆటోమేటిక్ మరియు పూర్తిగా ఆటోమేటిక్ అయినవి. 12.5 హెచ్.పి. వరకూగం మోటర్లకోసం అనువైనవి. 75 హెచ్.పి. వరకూగం మోటర్లకోసం గూడా యితరస్టార్-డెల్టా స్టార్టర్లు దొరుకుతాయి.



తయారు చేయువారు : లార్సెన్ & టూబ్రో లిమిటెడ్

ఆథరైజ్డ్ స్టాకిస్టు:

రామకృష్ణా ఇంజనీరింగ్ కంపెనీ

మెషినరీ ఎలక్ట్రికల్సు & హార్డ్‌వేర్ డీలర్సు, మ్యూ టాకీసు ఎదురుగా, నెల్లూరు 524001

శివారెడ్డి పద్యాలు

పత్రికల నమ్మి

పేపరోల్లాకలత పేరి కుస్తీపట్లు
పాదికరము వాళ్ల అందరొకటి
కట్టు, ప్రజలు వాళ్ల కాదన్న యానన్న
వంది వందియన్న నమ్ముతారు!

ఒప్పుతప్పు నన్నదన్నట్లు ప్రకటింప
పత్రికల్లార్రాసె ప్రజలుకొనరు
పుప్పుకోరు డబ్బులివ్వ వ్యాపారమ్ము
సాగెదెట్ట? ధర్మసంకటమ్ము!

మావపత్రికలకు మనము కావేశాము,
డెయిలీపత్రికలతో దెబ్బలాట,
పీక్లి పెడమొగము, వీధికెక్కిస్తారు
అంతదంతచేసి ఏడ్వాళ్ళాపి!

మార్క్యసంగపమ్ము మధపుకేస్సులతోటి,
పోరపమ్ము పెద్దపులులతోటి
కత్తిదూసి పత్రికలువచ్చి కలం త్తె
తలపడంగ బ్రహ్మతరముగాదు!

సంగీత కచ్చేరి

అమూలాగ్రమువిన్నా
కామేశ్వరరావు గానకచ్చేరి వే
నేమనిచెప్పుదు పండిత
పామరులకు విందు వేరేఃల్లా చెవికి!

పాటఃల్లుకావు: పద్యాలువ్రాస్తాత
పాడుకావ అష్టపదులు కృతులు
యూవు వారమదవ యులపావులూరించు
మించు త్యాగరాజ కీడుజోడు!

జిల్లావార్తలు (5 వ పేజీ కొరవ)

కోటయ్య అధ్యక్షుడు. వభాముఖ్యులుగ శ్రీ పి. వి. కృష్ణయ్య సభికులకు పరిచయం చేశారు. గూడూరు కాలేజి లెక్చరర్ శ్రీ బి. రంగాచార్యులు సమాజం-సాహిత్యం అన్న అంశంమీద చక్కటి ప్రసంగం చేశారు. శ్రీ జె బి పెంచలయ్య కవితిక్కనమీద పద్యగాన సమ్మిళిత ప్రసంగం చేస్తే, పంచాయితి విస్తరణాధికారి నాగరాజ వేణుగాన కచేరి చేశారు. శ్రీ ఖాజామియా వందనాలు చెప్పారు.

ఈ సందర్భంగానే, కాలేజిలోని అదనపు తరగతులకు శ్రీమతి వనజాక్షమ్మ రిబ్బను కత్తిరించారు. ఈ భవనానికి స్వర్గీయ డాక్టర్ ఎస్. వి. సుబ్బారావు విరాళాలు వసూలుచేశారట - అందువల్ల వీటికి ఆయనపేరే పెట్టారు.

సాహితీసమితి అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ కె. నారపరెడ్డి, డాక్టర్ కృష్ణమూర్తి కార్యక్రమాన్ని జనరంజకరంగా నిర్వహించారు.

ముంగమూరు కరువు

కావలితాలూకా ముంగమూరులో నీటి కొరత చాలా తీవ్రమౌతున్నదని సర్పంచ్ శ్రీ పి శ్రీరాములు రాస్తున్నారు గ్రామంలోని బావులన్నీ ఎండిపోయాయి; చెరువు యింకిపోయింది. మనుషులకు పశువులకుకూడా నీళ్ళులేవు. రక్షిత మంచినీటి పథకానికి ఒకేఒక బోరింగు వుంటే, దానిలోనూ చాలినన్ని నీళ్ళులేక నీటిసరఫరా ఏ లాకొద్దిగా జరుగుతున్నది. తిరుమలరాయనిగుంట, సాంబశివపురాలలో అసలే నీళ్ళులేవు రెండుమైళ్ళనుంచి కావళ్ళతో మోస్తున్నారు. ఈకరువు తీరాలంటే ప్రభుత్వం చాలినన్ని బావులు త్రవ్వించాలి అంటున్నాడా సర్పంచ్.

జిల్లాలో గిరిజనులమంత్రి

రాష్ట్ర గిరిజన సంక్షేమమంత్రి శ్రీ బి హెచ్. శ్యామలరావు, మంత్రితుల్యుడు శ్రీ పెళ్లకూరు రామచంద్రారెడ్డితోటి 2 తేది జిల్లాకు వచ్చివెళ్ళారు. పెళ్లకూరు దృష్టిలో జిల్లాఅంటే కోవూరు తాలూకాయే కదా- అక్కడ పర్యటించారు.

రాజపాళెంలో గిరిజన సదస్సు బ్రహ్మాండమైన సభఅది. రాజపాళెంవంటి చిన్నగ్రామంలో అంతటి జనసమూహం అరుదు. రాష్ట్రంలో గిరిజనాభివృద్ధికి 46 కోట్లరూపాయలతో ఒక మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నారని చెప్పారు.

రాష్ట్ర ఆదిమజాతి సేవాసంఘం కార్యదర్శి శ్రీ మోపూరు రమణయ్య సమితి అధ్యక్షుడు శ్రీ ఎల్లసిరి మోహనరావు, శ్రీ పి. రామమూర్తి తదితరులు మాట్లాడారు.

తర్వాత అన్నారెడ్డిపాళెంలో బహిరంగ సభ. 190మందికి మంత్రి 'పట్టా'భిషేకం చేశారు. పెళ్లకూరు, అన్నారెడ్డిపాళానికి ఒక శాశ్వత గృహనిర్మాణ పథకం రాబోతుందన్నారు. కలెక్టర్ కుమారి కె. సుజాతారావుకూడా పాల్గొన్నారు.

అక్కడ్నుంచి విడవలూరు; విడవలూరు, రామతీర్థాలను కలిపే ఒకకాలువ బ్రిడ్జికి శ్యామలరావు రిబ్బనుకత్తిరించారు. కలెక్టర్, దాని అప్రోచ్‌రోడ్డుకు 60 వేలిస్తానని హామీ ఇచ్చింది. పెళ్ళకూరు రామతీర్థంమీదుగా విడవలూరుకు బస్సు కావాలన్నారు.

తురిమెర్ల అవార్డు

గూడూరు తాలూకా తురిమెర్లమ్యాలు హెడ్మాష్టరు శ్రీ వి వేణుగోపాలరావుకు జనాభాలెక్కల సేకరణలో ప్రతిభ చూపినందుకుగాను, రజితపతకం లభించింది.

కారిజాత నీటికొరత

సూళ్లూరుపేట తాలూకా కారిజాత గ్రామంలో మంచినీటికొరత చాలాతీవ్రంగా వుంది. చుట్టుప్రక్కలకూడా నీళ్ళులేవు. తాసిల్దారు ఈ ఇబ్బందిచూసి, అనుదిన్నరెండు మూడురోజుల్లా ఇంటికొక్క బిందె లెక్కనసూళ్ళూరుపేటనుంచి ట్రైలర్లలో నీళ్లు తోలించారట. ఈఏర్పాటు నీటి కొరతతీరేవరకూ చేయించాలని శ్రీ చంద్రశేఖరరెడ్డి కోరుతున్నారు.

గూడూరు వేద పాఠశాల

గూడూరులో ఒక కొత్త వేద పాఠశాల వెలిసింది. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం యాజమాన్యంలో నిర్వహించబడనున్న ఈ పాఠశాలకు వేద పండితుడు శ్రీ ఎ. ఎస్. విశ్వనాథశ్రౌతులు శాస్త్రోక్తంగా ప్రారంభోత్సవం చేశారు. ధర్మకర్తలమండలి అధ్యక్షుడు శ్రీ ఎం. శ్రీనివాసులు సభలో పాల్గొన్నారు. శ్రీ రాఘవాచార్యులు వందనాలు చెప్పారు.

ఇందుకూరుపేట సన్మానం

తమ గ్రామాభివృద్ధికి కారకుడు, తమ హితైషి శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి ముచ్చటగా మూడవసారి పాలకమండలి సభ్యత్వంపొందినందుకు, ఇందుకూరుపేట రూరల్ బ్యాంకు డైరక్టర్లు ఆయన్ను ఇటీవల ఘనంగా సన్మానించారు. జి. స. శే శ్రీ ఓరేపల్లి వెంకటసుబ్బయ్య అధ్యక్షించిన ఈసభలో శ్రీ వై. బి. రెడ్డి, శ్రీ గునుపాటి సుబ్బరామరెడ్డి, బ్యాంకు అధ్యక్షుడు శ్రీ జె. మురహరిరావు తదితరులు మాట్లాడారు.

పంగిలి చెరువు గోడు

రాపూరు తాలూకా పంగిలి గ్రామ సర్పంచ్ శ్రీ పంకటి యెల్లయ్య నాలుగు నెలలనుంచి కలెక్టరాఫీసు చుట్టూ కాళ్ళరిగేట్లు తిరుగుతున్నాడట- వారి గ్రామానికి సంబంధించిన వద్దూరుపల్లి చెరువుకు గండి పూడ్పించడం కోసం.

ఈచెరువుక్రింద 120 ఎకరాల ఆయకట్టు వుందట. ఐతే ఈ చెరువుకట్టలు చెడిపోయి కలుజులులేక, కేవలం 50 ఎకరాలకు, అది ఒక్కతడికి మాత్రం నీరందించగల్గుతున్నదట. మిగిలిన పొలమంతా ఎండిపోతూంది. ఈ చెరువు రిపేరుచేయిస్తే మొత్తం పొలం పండుతుంద దీనికోసంగా ఆ సర్పంచ్ సమితి రాజుకు మొరపెట్టుకొని, ప్రయోజనంలేక కలెక్టర్ దగ్గరకు వస్తున్నాడట. ఇప్పటికి ఆమెకు రెండో, మూడో అర్జీలిచ్చాడట. కానీ ఫలితం లేకపోతుంది

ఆత్మకూరు అక్రమం

ఆత్మకూరు గ్రామపంచాయితి, గ్రామానికి చెందిన స్థలాన్ని దురాక్రమించి, దర్గాగాఅమ్మి సొమ్ముచేసుకొంటున్నదట. టౌనుకు తూర్పుగానున్న ఎకరా పోరంబోకు స్థలాన్ని, పశువులకోసం రెవిన్యూ అధికారులు పంచాయితీకి ఇచ్చారట. దాన్ని తుఫానువిధులతో మెరక చేయించారు కూడా. ఇప్పుడా స్థలాన్ని పంచాయితీ గుట్టుచప్పుడుకాకుండా ఇళ్ళస్థలాల క్రింద అమ్ముకొంటున్నదట. పశువుల కోసం కేటాయించిన స్థలం ఇట్లా అమ్మివేయడం అన్యాయమని గ్రామస్తులంటున్నారు.

కలెక్టర్ కార్యక్రమం

జిల్లా కలెక్టరు కుమారి సుజాతారావు కార్యక్రమం ఇది-

10 తేది కావలి. 11 తేది రెవిన్యూ మంత్రి పర్యటన. 12 తేది నెల్లూరు, 13 తేది బుజబుజ నెల్లూరు, నేలటూరు. 14, 15, 16, తేదుల్లో నెల్లూరు.

సూళ్ళూరుపేటలో బస్‌డిపో కావాలి!

శ్రీహరికోట రాకెట్ కేంద్రం పుణ్యమా అని సూళ్లూరుపేట ప్రపంచపటమెక్కగల్గిందిగాని, ఘనతవహించిన ఆర్.టి.సి. అయ్యల కనికరానికి నోచుకోలేకపోతున్నది. ఆర్. టి. సి. బస్సులు రామందాడిగా తిరుగుతున్నా, ఒక బస్టాండుకుగాని, బస్‌డిపోగాని నిర్మించాలనే తలంపు అధికారులకు కల్గడంలేదు. సూళ్లూరుపేట తాలూకా కేంద్రం కావడంవల్ల ఎన్నో గ్రామాలకు కూడలిగా వుండడంవల్ల, రాష్ట్ర సరిహద్దు పట్టణమైనందువల్ల, వీటన్నింటినిమించి శ్రీహరికోట రవాణా అంతా దీనిద్వారానే జరుగుతుండడంవల్ల సూళ్లూరుపేట ఎప్పుడూ రద్దీగా, క్రిక్కిరిసినట్లు వుంటుంది. ఇక్కడినుంచి తిరుపతి, కాళహస్తి, కావలి, నెల్లూరు, చిత్తూరు వంటి దూరప్రాంతాలకు ఆర్. టి. సి. బస్సులున్నాయి: మద్రాసునుంచి వచ్చే ప్రతిబస్సూ దీన్నిదాటిపోవాలి. ఇదిగాక, చుట్టుప్రక్కల గ్రామాలకు బస్సులు కొల్లలుగా వున్నాయి. సత్యవేడు, వెంకటగిరి వగైరా డిపోట్లనుంచి వచ్చే బస్సులు రాత్రి ఇక్కడే నిలుస్తాయి.

ఇన్ని బస్సులు, ఇంతజనంవున్నా, సూళ్ళూరుపేటలో బస్టాండులేదు. పంచాయతీ బస్టాండు పేరుకువుందికాని, దానిలో బస్సులు నిలవవు: నిల్చినా ప్రయాణీకులకు నీడకూడాలేదు. వానకురిసినా, ఎండకాసినా ప్రయాణీకులకు రోడ్డువారు, అంగళ్ళవసారాల నీడేగతి. నీటిసౌకర్యం మరుగుదొడ్డి సౌకర్యంకూడాలేదు. బస్సులకోసం వేచివుండే ప్రయాణీకులు, స్త్రీలు, పిల్లలుపడే అవస్థ అంతింతకాదు.

ఇంత దురవస్థ కళ్ళఎదుట కన్పిస్తున్నా, ఇక్కడొక బస్టాండు, బస్ డిపో కట్టాలనే ఆలోచన అధికార్లకు కలగకపోవడం విచిత్రం. సూళ్ళూరుపేటకు కొత్తగా ఒక బైపాస్‌రోడ్డు నిర్మిస్తున్నారు; కాళంగినదిమీద వంతెనకూడా కడుతున్నారు. వీటన్నిటిదృష్ట్యా ఇక్కడొక బస్టాండు, డిపోకడితే అనుకూలం. ఇది ప్రజలకోర్కె: ప్రజలసేవయే తమకర్తవ్యంఅని డబ్బావాయించుకొనే ఆర్.టి సి.కి ఈగోడు చాలాకాలంక్రితమే వినిపించివుండాలి: కాని వినిపించలేదు ఇప్పటికైనా మాకోర్కె తీర్చండని సూళ్ళూరుపేటీయులు అభ్యర్థిస్తున్నారు.ఆలకిస్తారా?

సవ్వేరు పూజారికి జీతాలులేవు

కోవూరు తాలూకా సవ్వేరు చెన్నకేశవస్వామి దేవస్థానం పూజారికి నాలుగేళ్లనుంచి జీతాలివ్వటంలేదట. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరునడిగితే, డబ్బు లేదంటాడట. ఒక పండగ, పర్వంకూడా జరపడంలేదట ఆ పూజారి అలోదిదోమంటున్నాడు అధికార్లు విచారించాలి.

గౌరవ ఖడ్గం

(5 వ పేజీ కొరవ)

రంగం ప్రవేశిస్తాడు.

ఈరోగా ఆయన ప్రతిభకు, చిన్ననాటి నుంచి చదువు సంధ్యల్లోనేకాక, క్రమశిక్షణ. నడవడిక, వ్యక్తిత్వం వగయిరా అన్ని విషయల్లోనూ అందరికీ ఆదర్శ ప్రాయుడైనందుకుగాను ఆయనకు ఈ సోర్డ్ ఆఫ్ ఆనర్ బహూకరించారు నావికా రంగంలో ఇది చాలా అరుదైన గౌరవం. సాధారణంగా కెప్టెన్ స్థాయికి దాటిన పెద్దవారికి వస్తుంటుంది. రమణమూర్తి 20 వ యేటనే ఈ గౌరవాన్ని పొందాడు,

నావికాదళానికి చెందిన వైస్ అడ్మిరల్ ఆర్. హెచ్. తహిలియాని. రమణమూర్తికి ఇటీవల ఈ ఖడ్గ బహూకరణ చేశారు. చిన్న వయస్సులోనే ఇంతటి గౌరవం పొందిన రమణమూర్తిని, అంతటి కుమారుని కల్గిన శ్రీ సోమయాజులుగార్ని అభినందిస్తాము.

శుభాకాంక్షలు



శ్రీ ఆర్. పెంచలసింగ్

'సిఫ్కా' అధ్యక్షులు శ్రీ ఆర్. పెంచలసింగ్ నెల్లూరు జిల్లా బొందిలి అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంలో నా హృదయ పూర్వక శుభాకాంక్షలు!

యన్. సుబ్బారావు
కార్యదర్శి 'సిఫ్కా'
నెల్లూరు-1.

ఆశీర్వాదములు

మాకు అత్యంత ఆప్తుడు డాక్టర్ జి కోటీశ్వరరావుగారి అబ్బాయి చిరంజీవి కృష్ణమోహన్ ఉన్నత విద్యారనకు అమెరికా వెళ్ళిన సందర్భంలో క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షిస్తూ, మా శుభాశీర్వాదములు అందజేస్తున్నాము
- చక్కిరాల శ్రీనివాసులు

అనుభవమైన పనితనముతో కొత్త మోడళ్లగల రబ్బరుస్టాంపులు ఎంబోసింగ్ సీళ్ళు సకాలములో తయారుచేసి ఇవ్వబడును
అరుణ రబ్బరు స్టాంపువర్క్స్
రాయాజివీధి, నెల్లూరు-524001

సర్టిఫికేట్లు పోయినవి

1-9-82వ తేది నెల్లూరు హైదరాబాదు R T C బస్సులో ప్రయాణం చేస్తుండగా కావలివద్ద నా బ్రీఫ్‌కేస్‌పోయినది. దానిలో 10వ తరగతి, ఇంటర్మీడియెట్ బి.ఎస్సీ (అగ్రి) సర్టిఫికేట్లు ఉన్నవి దొరికినవారు దయతో సర్టిఫికేట్లు వాపసుగాని, జమీన్ రైతు ఆఫీసుకోగాని చేర్చిన తగిన బహుమతి ఇవ్వబడును

పి.యం వి. సుబ్బయ్య
వారుమోపూరు
నెల్లూరుజిల్లా

నెల్లూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో
O. S. No. 135 of 82

చేపూరు శ్రీనివాసులు వగైరా -వాదులు
Vs.
మల్లి ఓబయ్య వగైరా -ప్రతివాదులు
1) మల్లి ఓబయ్య 2) అ. సుబ్బమ్మ
అనువారికి

యీ పెండరున వాదులు మీమీద పర్మినెంటు యిఃజక్షన్ యిప్పించవలెనని దావాచేసినందుకు మీకు దావానోటీసును 28-9-82 తేదికి చేసిఉన్నది మీరు ఆక్షేపణలు పై తేది పగలు 11 గం.టలకు పై కోర్టుకు హాజరై తెలుపుకోవలయును లేనియెడల మీపరోక్షమందు తీర్మానించబడును.

-పి వి రమణారెడ్డి
వాదుల అడ్వొకేటు

నెల్లూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో
O. S. No. 205 of 82

M/s. వాయుజు దశరథరామిరెడ్డి Sons & Co., -వాది
Vs.
S. A. సలాం -ప్రతివాది
S A సలాం అనువారికి

ఈ పెండరున వాది మీమీద దావా వేసినందుకు మీరు ఆక్షేపణవున్న యెడల 22-9-82 తేది పగలు 10 గంటలకు హాజరై తెలుపుకోవలయును లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

-పి వి రమణారెడ్డి
వాది అడ్వొకేటు

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా రు. 10 00
6 నెలలకు రు. 20 00

జంటనగరాలకు వన్నె తెచ్చిన జంటథియేటర్లు

మహేశ్వరి

70 ఎం. ఎం.

పరమేశ్వరి

35 ఎం. ఎం.



ప్రథమ వార్షికోత్సవ వేదికమీద తిక్కవరపు సుబ్బరామరెడ్డి, గవర్నర్ కె. పి. అబ్రహాం, ఐ. జి. పి. ఆనందరామ్.



గవర్నర్ అబ్రహాంగారిని వేదికమీదికి తీసుకవస్తున్న తిక్కవరపు సుబ్బరామరెడ్డి

తొలి వార్షికోత్సవం

10-8-1982 తేది గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాంగారి సమున్నత సమక్షంలో సినీ మజిహారమకుటాలు శ్రీమతి జమున, శ్రీమతి జయసుధ, కుమారి రాజ్యలక్ష్మి రంగారు సింగారాలతో అందంగా, హుందాగా ఆహ్లాదంగా జరిగింది.



స్వాగతం పలుకుతున్న సుబ్బరామరెడ్డి- వేదికమీద వెలుగుతున్న తారామణిదీపాలు: జమున, జయసుధ, రాజ్యలక్ష్మి.

ఈ మా తొలి పండుగకువచ్చి, నిండుమనస్సుతో మమ్ము ఆశీర్వదించిన పెద్దలు, మిత్రులు, మా శ్రేయోభిలాషులందరికీ ఇవే మా నెనరునిండిన

వందనములు



కళాబ్రహ్మ పి. యస్. గోవిందరావును పక్కరిస్తున్న గవర్నర్ అబ్రహాం; మధ్యన సుబ్బరామరెడ్డి.

ఈ కళా మందిరాలు
ఈ కళా మంజీరాలు
మా ఆశీస్సు
లందుకొని
చిరయశస్సు
నందుకొనగలవని
ఆశిస్తూ....

*

థియేటర్ల
యాజమాన్యం,
సిబ్బంది.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press; Thipparajuvari Street. Nellore-1. (A. P.)